MAHILA SADHIKARATHA

# మహిళా సాధికారత

స్వయంసహాయ ఉద్యమ సమాచార తెలుగు మాస పత్రిక

mas

సంపుటి : 23 సంచిక: 2 రంగారెడ్డి అక్టోబర్ 2024 పేజీలు : 36 వెల : రూ. 10/-

## ప్రధాన స్రవంతిలోకి మహిళలు ...





ఢిల్లీలో ఎస్ ఆర్ ఎల్ ఎం ఆధ్వర్యంలో 'ప్రధాన స్రవంతిలోకి మహిళలు' అనే అంశంపై జరిగిన జాతీయ సదస్సులో ఒక దృశ్యం

## మరో మహిళా ముఖ్యమంత్రి !



ఢిల్లీ ముఖ్యమంత్రి
శ్రీమతి అతిషి మర్లేనా

## ఏపిమాస్ కు మరో గుర్తింపు !

మన దేశంలో 10 వేల ఎఫ్ పి ఓలను ఏర్పాటు చేయాలన్న కేంద్ర ప్రభుత్వ పథకం 'నిర్వహణ మార్గదర్శకాల సవరణ సంఘం' సభ్యుడుగా ఏపిమాస్ సి ఇ ఓ. ఎండి శ్రీ సి ఎస్ రెడ్డి నియమితులయ్యారు.




ఎం టమాట ఆరవ వార్షిక మహాసభలో ప్రసంగిస్తున్న అన్నమయ్య జిల్లా కలెక్టర్ శ్రీ చేమకూరి శ్రీధర్ ... వేదికపై శ్రీ సి ఎస్ రెడ్డి ప్రభృతులు



నారాయణపేటలో స్వశక్తి మహిళా మాక్స్ సమావేశంలో నాబార్డ్ టి ఎస్ ఆర్ ఓ సి జి ఎం శ్రీమతి సుశీల చింతల




తెలంగాణా గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ (సెర్ప్) సి ఇ ఓ శ్రీమతి దివ్య దేవరాజన్ తో ఏపిమాస్ బృందం

NABARD నాబార్డ్ సౌజన్యంతో ....

# రైతు ఉత్పత్తిదారుల సంఘాలు (ఎఫ్.పి.ఓ)

సహకారమే పునాదిగా సంఘాల బలోపేతం
సేవలే ఆధారంగా ప్రగతి దిశలో రైతుల పయనం

## చేపట్టే పనులు



# మహిళా సాధికారత

సంపుటి 23 సంచిక 2




సంపాదకీయం

## బహుపరాక్ !

ఏదైనా సంఘాన్ని అయినా, సంస్థనైనా, వ్యవస్థనైనా ఏర్పాటు చేయడం సులభమేనేమో కాని, దానిని సజావుగా, సమర్థంగా, పటిష్ఠంగా, సుస్థిరాభివృద్ధితో నిర్వహించడం అంత సులభమేమీ కాదు. అనునిత్యం ఎన్నో సవాళ్ళు, అవరోధాలు, అడ్డంకులు. అడుగు ముందుకు వేయాలంటే అయినవారి నుంచి, కానివారి నుంచి రకరకాల సందేహాలు, సంకోచాలు, అభ్యంతరాలు. ప్రోత్సాహకాలను దిగమింగే నిరుత్సాహకాలు. స్వార్థపరుల కుట్రలు, కుతంత్రాలు! ఇవన్నీ అనుక్షణం ఎంతటి అప్రమత్తంగా వుండాలో మనకు సూచిస్తాయి. ఆ జాగరూకత, అప్రమత్తత, పరిశీలన, పర్యవేక్షణ కొరవడితే ఎంతటి ముప్పు ముంచుకొస్తుందో ఇటీవల బయటపడుతున్న కొన్ని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల, స్వయంసహాయ సమాఖ్యల కుంభకోణాలు, అవినీతి గాథలు మనలను హెచ్చరిస్తున్నాయి. రైతులు, లేదా పేద మహిళల శ్రేయస్సు కోసం ఎంతో ఉదాత్తమైన ఆలోచనతో ఏర్పాటు చేసిన ఈ వ్యవస్థలు కొన్ని చీడపురుగుల దురాశకు, దురంతాలకు బలిఅవుతూ సభ్యుల సంక్షేమాన్ని నీరుగారుస్తున్నాయి. పాఠకులను, రైతులను, స్వయంసహాయ మహిళలను అప్రమత్తంచేయడంకోసం ఇలాంటి వార్తా కథనాలను గతంలోనే 'మహిళా సాధికారత' ప్రచురించింది. ఈ సంచికలో కూడా ప్రచురిస్తున్నది. వ్యవసాయ సొసైటీలలో నిర్వాహకులు సభ్య రైతులు చెల్లించిన రుణ బకాయిలను జమచేయకుండా స్వాహా చేశారు! వాటా ధనాన్ని కూడా వదలలేదు. ప్రభుత్వం నుంచి అందే ప్రోత్సాహకాలను దారి మళ్ళించారు. రసీదు పుస్తకాలనే అదృశ్యం చేశారు! ఈ మొత్తాలు కాస్తాకూస్తా కావు , లక్షలు దాటి కోట్ల రూపాయలకు చేరుతున్నాయి. గడువు మీరినా సభ్యుల రుణ బకాయిలను జమచేయక పోవడంతో బ్యాంకులకు సొసైటీ స్వంత నిధులనుంచి చెల్లించక తప్పని పరిస్థితి. ఇంతే కాకుండా నిబంధనలకు విరుద్ధంగా సొంత మనుషులను సొసైటీలలో సిబ్బందిగా నియమించుకుని, వారికి భారీ మొత్తాలు చెల్లించడం మరో వికృత కోణం! వెరసి ఇవన్నీ సొసైటీలను నిర్వీర్యం చేస్తున్నాయి. సభ్య రైతుల కష్టార్జితాన్ని కాటేస్తున్నాయి. తమ మేలు కోసం ఏర్పాటైన తమ సంస్థే కదా అనే నమ్మకంతో , అమాయకపు నిబ్బరంతో వున్న రైతులు లబోదిబో మనే దుస్థితి! కొన్ని మహిళా స్వయంసహాయ సమాఖ్యలలో కూడా నాయకురాళ్ళ కుంభకోణ కథనాలు చాలానే వెలుగులోకి వచ్చాయి. ఇంతకు మూలం కొందరి స్వార్థం, మరికొందరి నిర్లక్ష్యం. ఇంకొందరి ఉదాసీనం. అధికారుల, బాధ్యుల పర్యవేక్షణ కొరవడడం ప్రధానమైన కారణమే అయినప్పటికి, సభ్య రైతులు లేదా స్వయం సహాయ మహిళలు కూడా మితిమీరిన భరోసాతో నిండా మునిగే దాకా ఏం జరుగుతున్నదో పట్టించుకోక పోవడం కూడా కాదనలేని వాస్తవం. ముఖ్యంగా ఆర్థిక వ్యవహారాలలో ఎవరి పట్ల కూడా అతి నమ్మకం పనికిరాదు. సొసైటీ సభ్యులందరిదీ! ఏం జరుగుతున్నదో తెలుసుకోవడం సభ్యులందరి హక్కు. ప్రశ్నించడమే వివేకానికి సంకేతం. మేకవన్నె తోడేళ్ళు వుండనే వుంటాయి. ఆదమరిచితే అంతే సంగతులు! మనం నష్టపోకుండా చూసుకోవడం మన వంతే. మన సంస్థలను మనమే కాపాడుకోవాలి. పంటకు చీడపురుగు పడితే ఆ పురుగులను నిర్మూలించి పంటను కాపాడుకున్నట్టే, వంచకులను తొలగించి, సంస్థలను ప్రక్షాళన చేసి, ఆశించిన ఫలితాలను పొందాలి. ఈ సంఘటనలు మనకు కనువిప్పు కావాలి.

టి. చంద్రశేఖర రెడ్డి


Edited, Printed, Published and owned by **T.Chandra Sekhar Reddy;** Printed at Kala Jyothi Process Pvt.Limited, S No:185, Kondapur, Hyderabad-500133, Ranga Reddi District, Telangana;Published at Mahila Abhivruddhi Society, Andhra Pradesh (APMAS), Plot No.11&12,HUDAColony, Tanesha Nagar, Near DreamVally,Manikonda,Rangareddi District,Hyderabad-500089. **Editor:T.Chandra Sekhar Reddy**


ఒకే పరిస్థితి మనోబలం క్షీణిస్తే సమస్యగా, స్థిరంగా వుంటే సవాలుగా, దృఢంగా వుంటే అవకాశంగా మారుతుంది

# మహిళా సాధికారత

ఎడిటర్ : **టి.చంద్రశేఖర రెడ్డి** అసోసియేట్ ఎడిటర్ : **జె.వి. క్రిష్ణమూర్తి**

**ఎడిటోరియల్ కమిటి: ఎన్ వినాయక రెడ్డి, ఎల్. భవాని, ఎం. భార్గవి, జి. శ్రీనివాస్, కె శ్రీనివాస్, ఆర్ బ్రహ్మచారి, ఎస్. ప్రహ్లాదయ్య**

**కంపోజింగ్, డిజైనింగ్ : ఎన్. రమాదేవి , కన్సల్టెంట్ : కె. రఘురామరాజు**

**సమన్వయ సహకారం : పి. ఝాన్సీ లక్ష్మి, సాంకేతిక సహకారం: బి మౌళి**

## లోపలి పేజీలలో ....


- ఎఫ్‌పిఓల నిర్వహణ మార్గదర్శకాల సవరణ 05
- నేరుగా ఢిల్లీ మార్కెట్‌కు టమాటాలు: 06
- సంఘసభ్యులలో పెరుగుతున్న వాష్ అవగాహన 08
- వ్యవసాయ నేలలో ఉదజని స్థాయి 09
- 'వాష్' ను పాటించి 'ఆరోగ్య మెదక్'కు శ్రీకారం! 10
- వివిధ కాలనీలలో పోషణ మాసోత్సవాలు 12
- రైతు విశ్వం ఎఫ్‌పిసి 3వ వార్షిక మహాసభ 13
- మధ్యప్రదేశ్ స్వచ్ఛంద బృందం సందర్శన 14
- రైతు వేదిక ఎఫ్‌పిఓ ప్రథమ వార్షిక మహాసభ 16
- ఎఫ్‌పిఓలలో మహిళలకు ఎదురవుతున్న సవాళ్ళు 17
- ఢిల్లీ పీఠంపై ఉద్యమ మహిళ అతిశీ ! 18
- వర్షాలకు పంటలలో తీసుకోవలసిన జాగ్రత్తలు 20
- కారుమంచి సొసైటీ సి ఇ ఓ పై వేటు! 23
- క్యారెట్ సాగుతో అంచనాలను మించి ఆదాయం 26
- ఆస్తి పొందిన సంతానం ఆదరించకుంటే.. 27
- రైతుల బ్యాంకురుణాలు:రిజర్వ్ బ్యాంక్ ఊరట 28
- దళవాయి శివమ్మకు 'శిల్పగురు' పురస్కారం! 30
- బాలికలకు ఆర్థికస్తోమతకోసం'ఎన్‌పీఎస్ వాత్సల్య' 31
- 17మంది మహిళా ముఖ్యమంత్రులు 33
- ఆయిల్ పామ్‌లో అగ్రగామి ఆంధ్రప్రదేశ్ ! 34


## 'మహిళాభివృద్ధి సొసైటీ' (ఏపిమాస్)

'మహిళా సాధికారత' పత్రిక మాతృసంస్థ మహిళాభివృద్ధి సొసైటీ. దీనిని ఏపిమాస్ అని, మాస్ అని కూడా సంక్షిప్తంగా పిలుస్తారు. 2001జూన్ 14 వ తేదీన పబ్లిక్ సొసైటీగా మహిళాభివృద్ధి సొసైటీ హైదరాబాద్ ప్రధాన కార్యాలయంగా ఏర్పాటైంది. తెలుగు రాష్ట్రాలలో, మన దేశం లోని ఇతర అనేక రాష్ట్రాలలో మహిళా స్వయంసహాయ సంస్థల సుస్థిరాభివృద్ధికి విశేష సేవలను అందించిన ఈ సంస్థ ప్రస్తుతం రైతుల అభ్యున్నతికి, పర్యావరణ పరిరక్షణకు, ఆదర్శ గ్రామాల నిర్మాణానికి, స్వయంసహాయ సంస్థల స్వయం నియంత్రణకు గణనీయమైన కృషి చేస్తున్నది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు ప్రధాన కార్యదర్శిగా పనిచేసి పదవీ విరమణ చేసిన శ్రీ కె. మాధవరావు ఛైర్మన్‌గా వివిధ రంగాలలో విశేషానుభవం గడించిన ప్రముఖులు ఈ సంస్థ పాలకవర్గంలో వున్నారు. సంస్థ వ్యవస్థాపక సి ఇ ఓ శ్రీ సి ఎస్ రెడ్డి ఎండి గా, సిఇఓ గా వున్నారు. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్, తెలంగాణా, బీహార్‌లలో కార్యక్రమాలను నిర్వహిస్తున్న ఈ సంస్థకు ప్రధాన కార్యాలయంతోపాటు, ఒక ప్రాంతీయ కార్యాలయం, 21 క్షేత్ర కార్యాలయాలు వున్నాయి. దాదాపు 250 మందికి పైగా సిబ్బంది వున్నారు. ప్రజలకు అవగాహన కలిగించడంకోసం 'మహిళా సాధికారత 'పత్రికతోపాటు వివిధ వైజ్ఞానిక పుస్తకాలను, ఈ సంస్థ ప్రచురిస్తుంటుంది.


| ప్రోత్సాహక చందా | | |
|---|---|---|
| ఏడాదికి | : | రూ. 110 |
| రెండేళ్ళకు | : | రూ. 200 |
| మూడేళ్ళకు | : | రూ. 280 |

| ప్రకటన ఛార్జీలు | |
|---|---|
| మల్టీకలర్ ఫస్ట్ పేజి (సగం)/బ్యాక్ పేజి(పూర్తి) | : రూ. 25,000 |
| మల్టీకలర్ ఇన్‌సైడ్ కవర్ పేజి (పూర్తి) | : రూ. 15,000 |
| బ్లాక్ అండ్ వైట్ లోపలి పేజి (పూర్తి) | : రూ. 10,000 |

**చందాలు లేదా ప్రకటనలకోసం పంపే డిడిలను 'ఏపిమాస్ -హైదరాబాద్' పేరుమీద పంపాలి**




మహిళా సాధికారత, ఏపిమాస్ కార్యాలయం, ప్లాట్ నెం.11-12, హుడా కాలని, తానీషా నగర్,
డ్రీమ్‌వ్యాలీ దగ్గర, మణికొండ, రంగారెడ్డి జిల్లా, హైదరాబాదు-500089. ఫోన్ : 08413-403118
Web: www.apmas.org, E Mail: info@apmas.org


జీవితంలో వచ్చే ఆటుపోట్లను మనం అభినందించాలి, అవే మనకు మరింత శక్తిని, వివేకాన్ని, వినయాన్ని అందిస్తాయి

# ఎఫ్ పి ఓల నిర్వహణ మార్గదర్శకాల సవరణకు కమిటి

రైతు ఉత్పత్తిదారుల సంఘాల (ఎఫ్‌పిఓ ల) ఏర్పాటు, నిర్వహణకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన 10 వేల ఎఫ్ పి ఓల ఏర్పాటు పథకం (సి ఎస్ ఎస్) విధివిధానాలలో కొన్ని ఆచరణాత్మకంగా, వాస్తవిక దృక్పథంతో లేవన్న నిజాన్ని కేంద్రప్రభుత్వం ఎట్టకేలకు అంగీకరించింది. ఈ విధివిధానాలు, మార్గదర్శకాలు రైతులను ఎఫ్ పి ఓలుగా సంఘటితం కావడానికి ప్రోత్సహించే సంగతి అలా వుంచి, నిరుత్సాహపరిచేవిగా వున్నాయని ఏపిమాస్, మరికొన్ని ఎఫ్‌పిఓల ప్రోత్సాహక సంస్థలు ఎంతగానో వివరించగా ఎట్టకేలకు కేంద్రప్రభుత్వం మార్గదర్శకాల సమీక్షకు అంగీకరించింది.



ఆ దిశగా ఎఫ్ పి ఓల నిర్వహణ మార్గదర్శకాల సవరణకు ఒక కమిటీని నియమిస్తూ కేంద్ర వ్యవసాయ, రైతు సంక్షేమ మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలోని వ్యవసాయ మార్కెటింగ్ విభాగం డైరెక్టర్ శ్రీ కమల్ అశోక్ బెంద్రె సెప్టెంబర్ 5 వ తేదీన ఉత్తర్వులు జారీ చేశారు. 15 మంది ప్రభుత్వ, ప్రభుత్వేతర ప్రతినిధులతో కూడిన ఆ జాతీయ స్థాయి కమిటిలో ఏపిమాస్ సి ఇ ఓ, ఎం డి శ్రీ సి ఎస్ రెడ్డి ని కూడా సభ్యుడుగా నియమించారు.

**ముఖ్య పరిశీలనాంశాలు**

- ఎఫ్ పి ఓ నిర్వహణ వ్యయం కింద సమకూర్చే 18 లక్షల రూపాయల గ్రాంటును తొలి మూడేళ్ళలో వినియోగించుకోలేకపోయిన ఎఫ్ పి ఓలకు ఆ సొమ్మును వినియోగించుకునే గడువును పెంచడం
- ఎఫ్ పి ఓల ఉత్తమ నిర్వహణ పద్ధతులను లిఖితరూపంలో తీసుకురావడం
- ఉత్తమ నిర్వహణను కనబరిచే ఎఫ్ పి ఓలకు, సి బి బి ఓలకు, రాష్ట్రాలకు అవార్డులు ప్రకటించడానికి అవసరమైన విధివిధానాలను రూపొందించడం
- సంబంధిత వివిధ నిర్దిష్ట రంగాల నిపుణులతోకూడిన సి బి బి ఓలను, విషయ నిపుణులను, సి ఇ ఓలను, అకౌంటెంట్‌లను గుర్తించి, ఎఫ్‌పిఓల సర్వతోముఖాభివృద్ధికి వారిని రిసోర్స్ పర్సన్స్‌గా ఉపయోగించుకోవడం
- 10 వేల ఎఫ్ పి ఓల ఏర్పాటు పథకం కింద నిధుల విడుదలకు దరఖాస్తు విధానాన్ని రూపొందించడం
- కొత్త ఎఫ్ పిఓల విధానం కింద ఎఫ్ పి ఓల ఏర్పాటు, నిర్వహణకు అనువైన విధివిధానాలను రూపొందించడం
- సి బి బి ఓల నిపుణులు తప్పనిసరిగా ఎఫ్ పి ఓలను సందర్శించే నిబంధన గురించి పరిశీలించడం, తగిన సిఫార్సులు చేయడం
- సి ఇ ఓలు, అకౌంటెంట్ల ప్యానల్ రూపకల్పనకు తగిన విధి విధానాలను రూపొందించడం
- డి–ఎంసి, ఎస్ ఎల్ సి సి సమావేశాలలో తప్పక పాటించవలసిన నిబంధనలను నిర్దేశించడం

**కమిటిలోని సభ్యులు**

ఎస్ ఎఫ్ ఏ సి డైరెక్టర్ శ్రీ సంజీవ్ గౌతమ్ ఛైర్మన్ గా, డిప్యూటి డైరెక్టర్ కన్వీనర్‌గా ఏర్పాటైన ఈ కమిటిలో నాఫెడ్ ఏ ఎండి శ్రీ పంకజ్ ప్రసాద్, డిప్యూటి ఏ ఎండి డాక్టర్ ఎస్ కె సింగ్, నాబార్డ్ సి జి ఎం, ఎన్ సి డి సి ఛీఫ్ డైరెక్టర్, వ్యవసాయ, రైతు సంక్షేమశాఖ మార్కెటింగ్ విభాగం సీనియర్ మార్కెటింగ్ ఆఫీసర్ సాట్‌మైల్ ఎస్ ఎస్ సి ఓ పి కి చెందిన శ్రీ అసోనా దాస్, ఎస్ వి వికె కు చెందిన శ్రీమతి బి.శివరాణి, ఏపిమాస్ సి ఇ ఓ శ్రీ సి ఎస్ రెడ్డి, యాక్సెస్ డెవలప్‌మెంట్ సర్వీసెస్ ప్రతినిధి, సిటిబ్లాక్ ఎఫ్ పి సి కి చెందిన శ్రీ ధీరజ్ మౌర్య, వామ్ ఆగ్రో ఎఫ్‌పిసి కి చెందిన శ్రీ అంకిత్ పటేల్, మధ్యభారత్ ఎఫ్ పి ఓ, మహా ఎఫ్‌పిసిల ప్రతినిధులు సభ్యులుగా నియమితులయ్యారు. ■

నేరుగా విజయం రాదు, వచ్చేవి అవకాశాలు, సాధ్యాసాధ్యాలు మాత్రమే ; వాటినే మనం విజయాలుగా మలచుకోవాలి

# నేరుగా ఢిల్లీ మార్కెట్‌కు టమాటాలు: కలెక్టర్ సూచన

**రైతు** ఉత్పత్తిదారుల సంఘాలను (ఎఫ్‌పిఓ లను) బలోపేతం చేయడానికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నదని అన్నమయ్య జిల్లా కలెక్టర్ శ్రీ శ్రీధర్ చామకూరి తెలిపారు. 18-09-24న మదనపల్లి సిఎల్ఆర్‌సి భవనంలో ఏపిమాస్ ఆధ్వర్యంలో ఎం-టమాట వ్యవసాయ ఉత్పత్తిదారుల కంపెనీ లిమిటెడ్ 6వ వార్షిక మహాసభ జరిగింది. ఏపిమాస్ సి ఇ ఓ శ్రీ సి ఎస్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ సభలో ఎన్ఐఆర్‌డి మాజీ డీజీ,




ఏపిమాస్ బోర్డు డైరెక్టర్ శ్రీ డబ్ల్యూ. ఆర్. రెడ్డితో పాటు కలెక్టర్ శ్రీధర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం వద్దనున్న వనరుల్ని వృథా చేయకుండా సమర్థంగా వినియోగించుకునే వారికి ప్రభుత్వ సహాయం ఉంటుందన్నారు.

2047 నాటికల్లా దేశంలోనే ఆంధ్రప్రదేశ్ నెంబర్ వన్‌గా ఉండాలన్న లక్ష్యంతో, ముఖ్యమంత్రి సూచనతో వంద రోజుల ప్రణాళికతో అన్నమయ్య జిల్లా అభివృద్ధికి జిల్లా యంత్రాంగం కృషి చేస్తున్నదన్నారు.

అన్నమయ్య జిల్లా వెనుకబడిన, వర్షాభావం గల ప్రాంతం, నీటి కొరత అధికంగా ఉంటుంది. దాన్ని అధిగమించాలన్నారు. మన దగ్గర మానవ వనరులు ఉన్నాయని తెలిపారు. చదువుకున్న యువత ఉన్నారు. వారికి నైపుణ్యాభివృద్ధి శిక్షణ ఇచ్చి ఉపాధి అవకాశాలు కల్పించాలని ప్రభుత్వం ఆలోచిస్తోందన్నారు. వర్షాభావం ఉన్నప్పటికీ ఉద్యాన పంటలు కూడా పండిస్తున్నట్టు తెలిపారు.

'టమాటకి మదనపల్లి ప్రసిద్ధి. దేశంలో చెప్పుకోదగ్గ మార్కెట్లో ఇది ఒకటి. ఇక్కడ ఉత్పత్తిని బట్టి మన టమోటాకు రేటు నిర్ణయించబడుతుంది. అనుకూలాన్ని బట్టి అత్యధిక ధర వస్తుంది. ఒక్కోసారి తక్కువ ధర వస్తుంది. ఢిల్లీలో కిలో రూ. 30,40 ఉంటే ఇక్కడ రూ. 5, 6లు మాత్రమే ధర ఉంటుంది. రైల్వేస్‌తో ఒక ఎంఒయు తీసుకుంటే మన ఉత్పత్తిని నేరుగా ఢిల్లీ మార్కెట్‌కు పంపవచ్చు. ఆ దిశగా ఎఫ్‌పిఒలు ఒక చొరవను తీసుకుంటే అందరూ అభివృద్ధి చెందవచ్చు' అని కలెక్టర్ సూచించారు.

ఎవరికి పడితే వారికి లైసెన్సులు అందితే నాణ్యమైన విత్తనాలు కాకుండా నాసిరకం విత్తనాలతో ఆరుగాలము శ్రమించే రైతు నష్టపోతాడన్నారు. ఫర్టిలైజర్స్, సీడ్ లైసెన్సుల జారీలో అటు రైతులు, ఇటు ఎఫ్‌పిఓలను ప్రోత్సహించే విధంగా ప్రభుత్వ సహాయ సహకారాలను అందిపుచ్చుకోవాలని పేర్కొన్నారు. ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించుకోవాలన్నారు.

అధిక దిగుబడులు వచ్చే పంటలు వేస్తేనే రైతులు అభివృద్ధి చెందుతారని, ఆహార శుద్ధిని, లాభదాయకతను దృష్టిలో పెట్టుకొని రైతులు పంటలు వేయాలని ఆయన సలహా యిచ్చారు. చెప్పారు. 18 వేల మంది సభ్యులు ఉన్న ఈ టమాట వ్యవసాయ ఉత్పత్తిదారుల కంపెనీ బాగా అభివృద్ధి చెందాలన్నారు.

ప్రభుత్వం నూతన విధానాలను అవలంబిస్తోందన్నారు. ఉత్పత్తిదారులు, మధ్యవర్తులకు ఉన్న వ్యత్యాసాలను గుర్తించి మన నాణ్యమైన ఉత్పత్తులను ఎక్కువ మందికి ఎలా చేర్చాలి, నష్టపోకుండా అమ్మకం ధరను ఎలా పొందాలి అన్న

**జీవితమంటే గొప్ప పాండిత్యమో, ఆభరణాలో, ఆడంబరంగా బతకడమో కాదు; ఇతరులకు నీవు పంచే ఆనందం మాత్రమే**

విషయాలపై సమిష్టిగా ఆలోచన చేయాలని పేర్కొన్నారు.

ఎన్ఐఆర్డి మాజీ డిజిడబ్ల్యు.ఆర్.రెడ్డి మాట్లాడుతూ రైతులందరిలో ఈ సంస్థ నాది అనే మనోభావం వస్తే ఎం-టమాట వ్యవసాయ ఉత్పత్తిదారుల కంపెనీ ఒక కార్పొరేట్ సంస్థగా అవకాశం ఉందన్నారు. పూర్తిగా ప్రభుత్వ రాయతీల కోసం కాకుండా స్వశక్తితో ఎదగడానికి కృషి చేయాలని తెలిపారు.

వ్యవసాయ, ఉద్యానవన పశుసంవర్ధక సంస్థలు ఇచ్చే శిక్షణను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఆయా శాఖల ద్వారా అందించే ఇన్‌పుట్స్‌ను వినియోగించుకోగలగాలన్నారు. బీమా పథకాలను సద్వినియోగం చేసుకోవాలని, ఎఫ్‌పిఒలో భాగస్వాములైన రైతులు పరంగానే కాకుండా ఒక కుటుంబం ఆర్థికంగా అభివృద్ధి చెందే విధంగా ప్రణాళికలు వేసుకోవాలని కోరారు.

ఏపీమాస్ సిఇఒ సివిస్ రెడ్డి మాట్లాడే రైతు బాగుపడాలి, ఆదాయం పెరగాలన్నారు. ఎఫ్‌పీఓలను ప్రభుత్వం సపోర్టు చేయగలిగితే మరింతగా అభివృద్ధి చెందుతారని తెలిపారు. ప్రభుత్వ సంబంధిత శాఖల అధికారులందరూ ఎఫ్‌పిఒలతో సాన్నిహిత్యాన్ని పెంపొందించుకునేలా నిర్వాహక సంస్థలతో ఎప్పటికప్పుడు సమావేశాలు నిర్వహించడం జరుగుతోందని పేర్కొన్నారు.

సబ్ కలెక్టర్ మెగా స్వరూప్ మాట్లాడుతూ ఎఫ్‌పిఓలకు అన్ని విధాల కావాల్సిన సహాయ సహకారాలు అందిస్తామన్నారు. ఇబ్బందులు ఏవైనా వచ్చిన అధికారులు అండగా ఉంటారని తెలిపారు. లక్ష్యాలను అందిపుచ్చుకొని రైతులందరూ భాగస్వాములై అభివృద్ధి పథంలో పయనించాలన్నారు. అంతకు ముందుగా రైతు సభ్యులు తమ అభిప్రాయాలను, సూచనలను సమావేశంలో వివరించారు.

అనంతరం ఆంధ్రప్రదేశ్ మహిళా అభివృద్ధి సొసైటీ రాయలసీమ వాటర్ ఇనిషియేటివ్ ప్రచార కరపత్రాలను సభ్యులతో కలిసి జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. సమావేశంలో వ్యవసాయ, ఉద్యానవన, పశుసంవర్ధక, ఉపాధి హామీ, పిఆర్ ప్రతినిధులు పాల్గొన్నారు. ■

## మహిళలకు మినహాయింపులు కాదు, సమాన అవకాశాలు కావాలి

ప్రభుత్వ ఆస్పత్రుల్లో రాత్రి షిఫ్టు డ్యూటీలకు మహిళా వైద్యులను నియమించవద్దని పశ్చిమబెంగాల్ రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వులను సుప్రీంకోర్టు తప్పు బట్టింది. 'మహిళలు రాత్రి వేళల్లో పని చేయలేరని ఎలా చెబుతారు? ఇటువంటి పరిమితులు మహిళలకే ఎందుకు? మహిళలు మినహాయింపులను కోరటం లేదు. సమాన అవకాశాలు కావాలంటున్నారు. అన్ని షిఫ్టుల్లో పని చేయటానికి వారు సిద్ధంగా ఉన్నారు. రక్షణ కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వానిది' అని స్పష్టం చేసింది. కోల్‌కతా మహిళా వైద్యురాలి హత్యాచారం ఘటనను సుమోటోగా తీసుకున్న సుప్రీంకోర్టు మంగళవారం విచారణ కొనసాగించింది. హతురాలి పేరు, ఫొటోను తొలగించాల్సిందిగా వికీపీడియాను ధర్మాసనం మరోసారి ఆదేశించింది. ఇక ఆర్జీకర్ ఆస్పత్రిలో ఆర్థికపరమైన అవకతవకలపై దర్యాప్తు చేస్తున్న సీబీఐని స్టేటస్ రిపోర్టు సమర్పించాల్సిందిగా సుప్రీంకోర్టు ఆదేశించింది. హత్యాచార ఘటనకు బాధ్యత వహిస్తూ సీఎం పదవికి రాజీనామా చేసేలా మమతను ఆదేశించాలంటూ దాఖలైన పిటిషన్‌ను సుప్రీంకోర్టు కొట్టివేసింది. 'ఇది రాజకీయ వేదిక అనుకుంటున్నారా' అని పిటిషనర్‌ను మందలించింది. మరోవైపు, బెంగాల్ హెల్త్ సర్వీసెస్ డైరెక్టర్ డాక్టర్ కౌస్తవ్ నాయక్‌ను, మెడికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్(డీఎంఈ) డాక్టర్ దేబశీష్ హల్దార్‌ను ఆ పదవుల్లోంచి ప్రభుత్వం తొలగించింది.

## మహిళల నిర్ణయాధికారం పెరిగింది

పలు అంశాల్లో మహిళల నిర్ణయాధికారం, భాగస్వామ్యం పెరిగిందని ఐఐఎం అహ్మదాబాద్ జెండర్ సెంటర్ తాజా అధ్యయనం పేర్కొంది. 705 జిల్లాల్లో జరిపిన సర్వేలో 67.5% జిల్లాల్లో మహిళల ఆరోగ్యం, గృహ కొనుగోళ్లు, జీవిత భాగస్వామి ఆదాయం ఖర్చు విషయంలో వారి నిర్ణయాధికారం పెరిగినట్టు తేల్చింది. అలాగే ఒంటరిగా లేదా భాగస్వామితో కలిసి ఆస్తులను కలిగిన వారు 29% నుంచి 35 శాతానికి చేరినట్టు తెలిపింది. ■

# సంఘాల సభ్యులలో పెరుగుతున్న 'వాష్' అవగాహన

– ఎన్.ఎం.రోసేమేరి, కె. శ్రీనివాస్




ఏపిమాస్ ఆధ్వర్యంలో, వాటర్ ఆర్గ్ సంస్థ సహకారంతో అమలు జరుగుతున్న వాష్ ప్రాజెక్ట్ అభివృద్ధిని వివరించడానికి చిత్తూరు పట్టణంలో 18.09.2024 తేదీన జిల్లా స్థాయి కార్యశాల నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఎ ప్రాజెక్ట్ డైరక్టర్ శ్రీమతి తులసి ముఖ్య అతిధిగా పాల్గొన్నారు.

ఇతర అతిధులుగా డి ఆర్ డి ఎ కు చెందిన జిల్లా స్థాయి అధికారులు శ్రీ రవి, శ్రీమతి అనూరాధ, మెప్మాకు చెందిన జిల్లాస్థాయి అధికారులు శ్రీ సోమశేఖర్, శ్రీ మధు సూధనరెడ్డి, జిల్లా నైపుణ్య అభివృద్ధి అధికారులు శ్రీ గుణ



శేఖర్‌రెడ్డి, శ్రీ ఏకాంబరం పాల్గొన్నారు. ఏపిమాస్ వాష్ ప్రాజెక్టు సిబ్బంది శ్రీమతి రోసేమేరి, ప్రాంతీయ సమ న్వయకర్త కే. శ్రీనివాస్, ప్రాజెక్ట్ మేనేజర్ కార్యశాలను నిర్వహించారు.

చిత్తూరు జిల్లాలో అమలు చేస్తున్న వాష్ ప్రాజెక్టు పురోగతిని, ప్రాజెక్ట్ అమలులో గమనించిన రెండు ముఖ్యమైన విజయగాధలను శ్రీమతి రోసేమేరి వివరించారు.

ముఖ్యఅతిధి శ్రీమతి తులసి ఏపిమాస్ సంస్థ చిత్తూరు జిల్లాలో అమలు చేస్తున్న వివిధ కార్యక్రమాలను అభినందించారు. వాష్ ప్రాజెక్ట్ ద్వారా నీరు, పారిశుధ్యం, పరిశుభ్రతపై స్వయం సహాయ సంఘాల సభ్యులలో అవగాహన పెంపొందిస్తూ, వారు వారి ఇండ్లలోని సంబంధిత చిన్న సమస్యలను వాష్ ఋణాల ద్వారా మెరుగుపరచుకోవడానికి తోడ్పడుతుండడాన్ని కొనియాడారు. ఇటువంటి మంచి అంశాలను అన్ని మండల సమాఖ్యల ద్వారా స్వయం సహాయ సంఘాలలో తప్పనిసరిగా చర్చించే విధంగా అందరు సహాయ ప్రాజెక్ట్ మేనేజర్లు కృషి చేయాలని సూచించారు.

మెప్మా ప్రతినిధి శ్రీ గుణశేఖర్ రెడ్డి ప్రాజెక్ట్ ద్వారా గ్రామస్థాయిలో నీరు, పారిశుధ్యం పరిశుభ్రతకి సంబంధించిన అంశాలలో వస్తున్న మంచి మార్పును గుర్తు చేశారు. ప్రజలకు చాలా ముఖ్యమైన ఇటువంటి విషయాలు జిల్లాలోని అన్ని స్వయం సహాయ సంఘాల సభ్యులకు చేరవేసే సంకల్పంతో కార్యశాల ముగిసింది.


■

# వ్యవసాయ నేలలో ఉదజని స్థాయి ఎంత వుండాలి?

– అమరేంద్ర

**వ్య**వసాయ నేలలో ఉదజని (హైడ్రోజన్) స్థాయి 6.5–7.5 వుండాలి. దీనిని తటస్థ స్థాయి అంటారు. తటస్థ స్థాయి ఉదజని నేలల్లో వుంటే పంటలు బాగా పండుతాయి. నేలలోఉదజని సూచిక 1 నుండి 6.5 వరకు వుంటే ఆమ్ల నేలలు అని, 7.5 నుండి 12 వరకు క్షార(చౌడు) నేలలు అంటారు. నేలకు ఉదజని స్థాయి ఆ నేలలోని లవణాలు లభ్యత మరియు సాగు నీరు లోని లవణాలు వలన వస్తుంది.






ఆమ్ల లేదా క్షార నేలల్లో అన్ని పంటలు బాగా పండవు కారణం ఆయా లవణాలు శాతం ఎక్కువ వుంటాయి.

**డినామినేషన్**

| | |
|---|---|
| చాలా ఎక్కువ ఆమ్ల నేలలు | < 3.5 |
| ఎక్కువ ఆమ్ల నేలలు | 3.5%–5.0 |
| మద్యస్థ ఆమ్ల నేలలు | 5.1%–6.0 |
| తక్కువ ఆమ్ల నేలలు | 6.1%–6.5 |
| తటస్థ స్థాయి నేలలు | 6.6%–7.3 |
| తక్కువ క్షార నేలలు | 7.4%–7.8 |
| మద్యస్థ క్షార నేలలు | 7.9%–8.4 |
| ఎక్కువ క్షార నేలలు | 8.5%–9.0 |
| చాలా ఎక్కువ క్షార నేలలు | > 9.0–12 |

**ఉదజని స్థాయి కనుక్కొనే విధానాలు :**

1. నేల పరిక్ష – వ్యవసాయ శాఖ ద్వారా
2. లిట్మస్ పేపర్ పరిక్ష – రైతు స్థాయిలో చేసికొనేది

**విధానం :** లిట్మస్ పేపర్ స్లిప్స్ తీసికొని (అమెజాన్) పొలంలోని 15 సెం.మీ లోతు మట్టిని సేకరించి ఒక గాజు గ్లాస్ నందు మట్టి 100 – 150 గ్రాములు వేసి నీరు పోసి గిల కొట్టాలి. లిట్మస్ పేపర్ స్లిప్ ముంచి 5 నిముషాలు తరువాత చార్టు నందు రంగు పోల్చి ఉదజని స్థాయి 80 శాతం వరకు నిర్ధారించవచ్చు .

**ఆమ్ల నేలలు పునరుద్దరించు కొనే విధానము :**

1. సాంకేతిక నిపుణుల సలహాతో ఉదజని స్థాయిని బట్టి సున్నం జోడించుట వలన తగ్గించవచ్చు.
2. క్యాబేజీ, కాలిఫ్లవర్, ముల్లంగి & క్యారెట్ కూరగాయలు పంటలు నిమ్మ, బొప్పాయి & అనాస లాంటి ఉద్యాన పంటలు వేయవచ్చు.

**క్షార నేలలు పునరుద్దరించు కొనే విధానము:**

1. సాంకేతిక నిపుణుల సలహాతో ఉదజని స్థాయిని బట్టి జిప్సం నేలకు వేసి నీరు పెట్టి కలియదున్ని పోలంలోని నీటిని బయటకు పంపుట.
2. జనుము & జీలుగ పచ్చిరొట్ట పంటలు వేయుట
3. జొన్న, మొక్క జొన్న ఆహార పంటలు, టమాట, వంగ, బీట్‌రూట్ లాంటి కూరగాయలు నేరేడు, సపోటా, ఖర్జూరం, రేగు లాంటి పండ్ల మొక్కలు పండించవచ్చు.

■

తనకు ఆమోదయోగ్యం కాకపోయినా ఎదుటివారి మాటలను విని, ఆలోచించే స్వభావమే మానసిక సంస్కారం

# 'వాష్' ను పాటించి 'ఆరోగ్య మెదక్'కు శ్రీకారం!

**– సందిరి అనిత, రాజోజుల బ్రహ్మచారి**

**తె**లంగాణ రాష్ట్రం మెదక్ పట్టణంలో కలెక్టర్ కార్యాలయం లోని సమావేశ మందిరంలో ఏపిమాస్ ఆధ్వర్యంలో, వాటర్.ఆర్గ్ సంస్థ మద్దతుతో 10.09.2024 నాడు నీరు, పారిశుధ్యం, పరిశుభ్రత (వాష్) పై జిల్లా స్థాయి కార్యశాల నిర్వహించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో జిల్లా అడిషనల్ కల్లెక్టర్ శ్రీ వెంకటేశర్లు, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి శ్రీనివాసరావు, జిల్లా ఉప వైద్యాధికారి నవీన్, భూగర్భ జలశాఖ అధికారి, గ్రామీణ పేదరిక నిర్మూరన సంస్థ అడిషనల్ ప్రాజెక్ట్ డైరెక్టర్ సరస్వతి, పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీమతి ఇందిర, సెర్ప్ జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్లు అయిన శ్రీ ప్రకాష్, శ్రీ మోహన్, శ్రీ కెనెడి, ఆంధ్రప్రదేశ్ మహిళా అభివృద్ధి సొసైటీ – వాష్ ప్రాజెక్ట్ అసిస్టెంట్ మేనేజర్ శ్రీ రాజోజుల



బ్రహ్మచారి, రీజినల్ కో–ఆర్డినేటర్ శ్రీమతి కె.రాణి, జిల్లా సమన్వయకర్త శ్రీమతి సందిరి అనిత పాల్గొన్నారు. ముందుగా జిల్లా అడిషనల్ కలెక్టర్ గారి చేతుల మీదుగా జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమం ప్రారంభమైంది.

**సమన్వయ కృషి అవసరం: జిల్లా అదనపు కలెక్టర్**

జిల్లా అడిషనల్ కలెక్టర్ శ్రీ వెంకటేశర్లు మాట్లాడుతూ జిల్లాలో పారిశుధ్యం, పరిశుభ్రత, వ్యక్తిగత శారీరక పరిసరాల పరిశుభ్రతపై ప్రజలను చైతన్యం చేయడంలో డీఆర్‌డి ఏ,



మెప్మా శాఖలు సమన్వయంతో పని చేయాలని ఏపిమాస్ వంటి స్వచ్ఛంద సంస్థలు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. త్రాగటానికి స్వచ్ఛమైన నీరు ఉండేలా పౌరులు పరిశుభ్రతపై చైతన్యవంతులు కావాలని, ఇది వారి జీవన పరిమాణాన్ని పెంచుతుందన్నారు. పారిశుధ్యం అనేది కొన్ని రకాల కాలుష్యం,అనారోగ్య వాతావరణాల వల్ల వచ్చే వ్యాధులను నివా రించటానికి, పర్యావరణాన్ని శుభ్రంగా ఉంచుకోవడాన్ని సూచిస్తుందని తెలిపారు.

అసిస్టెంట్ ప్రాజెక్ట్ మేనేజర్ శ్రీ రాజోజుల బ్రహ్మచారి నీరు, పారిశుధ్యం, పరిశుభ్రత (వాష్) జిల్లా స్థాయి కార్యశాల ఉద్దేశము, ఎజెండా, ఏపిమాస్ 23 సంవత్సరాల సుదీర్ఘ ప్రస్థానం, చేస్తున్న కార్యక్రమాల గురించి వివరించారు.

మెదక్ జిల్లాలోని 4 మునిసిపాలిటీలలో సుమారుగా 72 మంది ఆర్ పి లకు వాష్‌పై అవగాహన కల్పించడం జరిగిందని, ఇప్పటివరకు 6122 వాష్ రుణాలను సమీకరించి 6.8 కోట్ల మూలధనాన్ని వాష్ అవసరాల కోసం వాడుకునేటట్లు చేయడం జరిగిందని వివరించారు. సామాజిక నీటి శుద్ధి ప్లాంట్‌ను ఏర్పాటు చేసేవారికి సబ్సిడీ రూపేణా రెండు లక్షల వరకు ఏపిమాస్ అందిస్తుందని చెప్పారు.




జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి శ్రీ శ్రీనివాసరావు మాట్లాడుతూ నీరు, పారిశుధ్యం, పరిశుభ్రత అంశాలను ప్రతి కుటుంబంలో సక్రమంగా పాటిస్తే రోగాలు దరి చేరవని, వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రతపై అవగాహనతో పాటు అలవాటుగా మారితేనే సమాజంలో మార్పు వస్తుందని, ప్రజలకు వాష్ అలవాటు కావటానికి నిరంతరం ప్రజలకు గుర్తు చేయాలనీ చెప్పారు.

జిల్లాలోని అన్ని సంఘాలలో నిరంతరంగా అందరికి వాష్ ప్రాముఖ్యతను వివరించాలని, ఏపిమాస్ లాంటి స్వచ్ఛంద సంస్థల ద్వారా ప్రజలకు అవగాహన పెంపొం దించే కార్యక్రమాలు చేయాలని పిలుపునిచ్చారు.

అవసరమైన గ్రామాల్లో ఏపిమాస్ సహకారంతో కమ్యూనిటీ వాటర్ ప్లాంట్ ఏర్పాటుకు కృషి చేయాలని సెర్ప్ అసిస్టెంట్ ప్రాజెక్ట్ మేనేజర్లకు సూచించారు.

తర్వాత జిల్లా ఉప వైద్యాధికారి శ్రీ నవీన్ మాట్లాడుతూ ఆరోగ్యం బాగుండాలంటే పరిసరాల పరిశుభ్రత సక్రమంగా ఉండాలని వివరిస్తూ వర్షాకాలంలో నీటిని నిల్వ చేయడం వలన దోమలు పెరుగుతాయన్నారు.

ఈ దోమకాటు వల్ల డెంగ్యు, మలేరియ, చికెన్ గున్యా లాంటి రోగాలకు గురి కావడం జరుగుతుంది అని, అందుకుగాను వాతావరణాన్ని పొడిగా ఉంచుకోవాలని మరుగుదొడ్డిని, మురికి కాలువలను శుభ్రంగా ఉంచు కోవాలని చెప్పారు. నీరు పారిశుధ్యం, పరిశుభ్రత (వాష్) పై ప్రతి ఒక్కరు దృష్టి పెట్టి పనిచేసి జిల్లాను 'ఆరోగ్య మెదక్'గా తీర్చిదిద్దాలని అన్నారు.

ఈ సీజన్లో విషజ్వరాలు వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉంటా యని, కావున ముఖ్యంగా మహిళా సంఘాలకు పారిశుధ్యంపై అవగాహన అత్యంత ఆవశ్యకమని తెలిపారు.

చివరగా ఏపిమాస్ మెదక్ జిల్లా సమన్వయకర్త, శ్రీమతి అనిత మాట్లాడుతూ నీరు పారిశుధ్యం, పరిశుభ్రత (వాష్) పై జిల్లా స్థాయి కార్యశాల నిర్వహించటం కోసం సంప్రదించ గానే స్పందించి వెంటనే అనుమతిని ఇచ్చిన జిల్లా అడిషనల్ కలెక్టర్ గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

అదే విధంగా సెర్ప్ ప్రాజెక్ట్ డైరెక్టర్ గారికి, జిల్లా ఉప వైద్యాధికారి గారికి, భూగర్భ జలశాఖ అధికారి గారికి, మునిసిపల్ కమిషనర్లకు, మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్ గారికి, సెర్ప్ అడిషనల్ ప్రాజెక్ట్ డైరెక్టర్ గారికి , కార్యక్రమంలో పాల్గొన్న సెర్ప్ , మెప్మా సిబ్బంది అందరికీ ధన్యవాదములు తెలిపారు. భవిష్యత్తులో ఏపిమాస్ – వాష్ కార్యక్రమాలు జిల్లాలో విజయవంతంగా అమలు పరచటంలో సెర్ప్, మెప్మా సంస్థల సహకారం ఇలాగే కొనసాగాలని ఆశిస్తున్నామని తెలుపుతూ కార్యక్రమాన్ని ముగించారు. ■

సమాజం మచ్చికచేసిన జంతువే మనిషి ;న్యాయం,చట్టం అనేవే లేకుంటే మనిషిని మించిన క్రూర జంతువు మరి లేదు

# వివిధ కాలనీలలో పోషణ మాసోత్సవాలు

**- భవాని, జాహ్నవి**

**పో**షణ్ అభియాన్ అనేది భారత ప్రభుత్వ అత్యంత ప్రతిష్ఠాత్మకమైన పోషకాహార కార్యక్రమం, దీని ముఖ్య ఉద్దేశం దేశంలోని చిన్నపిల్లలు, గర్భిణులు, బాలింత తల్లులకు మంచి పోషకాహారం అందించడంతో పాటు, పోషకాహార లోపాలను తగ్గించడం.

ఈ అభియాన్ 2018 మార్చి 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ప్రధాన మంత్రి శ్రీ నరేంద్రమోదీ చేతులు మీదుగా ప్రారంభించబడింది.



జాతీయ పోషకాహార మాసం ప్రతి సంవత్సరం సెప్టెంబర్ నెలలో జరుపుకుంటారు. ఈ సందర్భంగా ఏపిమాస్ నిర్వహణలోని 'పట్టణ పోషణ పథకం' బృందం కొన్ని కార్యక్రమాలను చేపట్టింది. మొదటగా తక్కువ, అతి తక్కువ బరువు గల పిల్లల యిళ్ళకు వెళ్ళి, వారి తల్లులను, కుటుంబ సభ్యులను, కలుసుకుని, పోషకాహార ప్రాముఖ్యతను, వాటిని పిల్లలకు ఏవిధంగా అందించాలి అనే అంశాలు వివరించడం జరిగింది.

ఈ సందర్భంగా, మెహబూబ్ కాలనీ (1,2) లో తల్లులతో పోషణ్ మేళాను నిర్వహించారు. తల్లులు అందరూ ఎంతో ఉత్సాహంగా పాల్గొనారు. వారు సంప్రదాయ వంటకాలు, రుచికరమైన పోషక విలువలతో కూడిన వివిధ రకాల వంటకాలను తయారు చేశారు. ఈ ఆహార మేళా ప్రధాన లక్ష్యం ఆరోగ్యకరమైన, పోషక విలువలు కలిగిన ఆహార ప్రాముఖ్యత గురించి వారికి అవగాహన కలిగించడం.

శ్రీరామ్ నగర్-1, శివాజీ నగర్-1, 2 అంగన్‌వాడీ కేంద్రాలలో 2 సంవత్సరాల లోపు వయస్సున్న పిల్లల తల్లుల కోసం కౌన్సిలింగ్ నిర్వహించారు. పిల్లల అభివృద్ధికి సరిపోయే వయస్సుకు అనుకూలమైన ఆహారపు పద్ధతుల ప్రాముఖ్యతపై తల్లులకు అవగాహన కల్పించారు.

ప్యాకేజ్డ్ ఆహారాలు (చిప్స్, బిస్కెట్లు, కుర్కురే) వాడకం తగ్గించి, ఇంట్లో తయారుచేసే పోషకాహారాలను వాడాలని తల్లులకు సూచిం చారు. తద్వారా పిల్లల వృద్ధి మెరుగుపడుతుంది. పోషకాహారం రుచులు, రాగి దోస, కూరగాయల ఆమ్లెట్ వంటి కొన్ని ఆరోగ్యకరమైన వంటకాలను ప్రదర్శించారు.

శ్రీరామనగర్-1, సాయి నగర్-2 అంగన్ వాడీ కేంద్రాలలో అంగన్‌వాడీ టీచర్లు, ఆరోగ్య కార్యకర్తలకు శ్రీ రమేష్ బాబు ఆధ్వర్యంలో పెరుదల పర్యవేక్షణపై (గ్రోత్ మానిటరింగ్) సవివరమైన శిక్షణా కార్యక్రమం నిర్వహించారు.

మెహదీపట్నంలోని ఎస్‌బీఐ కమ్యూనిటీ హాల్‌లో సహభాగస్వాములతో కలిసి జాతీయ పోషకాహార మాస కార్యక్రమాలను నిర్వహించారు.

ఈ సందర్భంగా 6 నెలలు పూర్తి చేసుకున్న 12 మంది శిశువులకు 'సామూహిక అన్నప్రాసన' కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.

ఈ కార్యక్రమం ద్వారా 6 నెలలు పూర్తి చేసుకున్న శిశువులకు వయస్సుకు అనుకూలమైన ఆహారం పరిచయం చేయడం జరిగింది. అలాగే 14 బస్తీల నుంచి ఇరవై మంది ఆరోగ్యవంతమైన శిశువులకు 'వెల్ బేబీ షో' (శిశు ఆరోగ్య ప్రదర్శన)ను నిర్వహించడం, వివిధ పారామితులను

మూల్యాంకనం చేయడం జరిగింది. అందులో ఆరోగ్య కరమైన జనన బరువు (2.5-3.0 కిలోల మధ్య), 6నెలలు వరకు కేవలం తల్లి పాలు, వయస్సుకు అనుగుణంగా అదనపు ఆహారం, 2 సంవత్సరాల వరకు క్రమంగా బరువు పెరుగుదల గల పిల్లలను డాక్టర్ సమక్షంలో ఎంపిక చేయడం జరిగింది. ఈ సమావేశంలో గోల్కొండ ప్రాజెక్ట్ సీడీపీఓ రేణుక గారు, వైద్య అధికారి శ్రీ డిఆర్. శ్రీకాంత్, అంగన్‌వాడీ టీచర్లు, ఆశాలు, స్వయం సహాయ సంఘాల నాయకులు, పిల్లల సంరక్షకులు, ఆరోగ్య కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేశారు. ■

## ఆన్‌లైన్ విక్రయాలకోసం ప్రత్యేక యాప్




**రా**ష్ట్రంలో రైతులతో పాటు వివిధ సంస్థలు తయారు చేస్తున్న ఉత్పత్తులను ఆన్ లైన్లో విక్రయించేందుకు ప్రభుత్వం కేంద్రప్రభుత్వం రూపొందించిన ప్రత్యేక యాప్ ను వినియోగించుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ప్రొడక్ట్స్ అమ్మకం, కొనుగోలు కోసం ఓపెన్ నెట్ వర్క్ ఫర్ డిజిటల్ కామర్స్ (ఓఎన్‌డిసి) పేరుతో ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేయాలని అధికారులను ముఖ్యమంత్రి శ్రీ చంద్రబాబు ఆదేశించారు. దీనికి సంబంధించి పాలసీ తయారీ కోసం ఒక కమిటీని, పర్యవేక్షణ కోసం మరో కమిటీని ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ■

## 'రైతు విశ్వం' 3వ వార్షిక మహాసభ

గూడూరులోని ' రైతు విశ్వం' రైతు ఉత్పత్తిదారుల కంపెనీ లిమిటెడ్ (ఎఫ్ పి సి) 3వ వార్షిక మహాసభ గూడూరులోని ఎఫ్‌పిఓ కార్యాలయం ప్రాంగణంలో వాటాదారుల, రైతుల సమక్షంలో పాలకవర్గం, ఏపిమాస్ సిబ్బంది సహకారంతో నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి 65 మంది సభ్య రైతులు , డైరెక్టర్స్ హాజరయ్యారు.

23-24 ఆర్థిక సంవత్సరం ప్రగతి నివేదిక, సంఘము యొక్క లాభ, నష్టాల ఖాతాను, ఆస్తి, అప్పుల నివేదికను, 2024-25 ప్రణాళిక వాటాదారులకు పాలకవర్గ సభ్యులకు తెలియజేసి ఆమోదము తీసుకోవడం జరిగింది. అలాగే ఆడిటర్ నియామకం మరియు ఆమోదం, బీఓడీ సభ్యుల మార్పు మరియు ఆమోదం. అలాగే 2023-24 ఆర్థిక సంవత్సరంలో సంస్థ చేపట్టిన ఇన్‌పుట్, అవుట్ పుట్ వ్యాపార వివరాలను వాటాదారులకు వివరించడం జరిగింది.

అలాగే రైతు విశ్వం ఎఫ్‌పిఓ రైతుల ప్రయోజనం కోసం చేపట్టిన వివిధ కార్యక్రమాల గురించి వాటాదారులకు వివరించడం జరిగింది.

సమావేశంలో వ్యవసాయ శాఖ నుండి శ్రీ లక్ష్మీనారాయణ , ఏపిమాస్ సంస్థ నుండి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శ్రీమతి రామలక్ష్మి , ప్రాజెక్ట్ మేనేజర్ -కర్నూలు ఇంఛార్జ్ శ్రీ గంగాధర్ వై. ఖానాపురం, పెంచికపాడు కె.మార్కాపురం ఎఫ్‌పిఓల డైరెక్టర్స్ సభ్యులు హాజరయ్యారు. ఈ సమావేశములో పాల్గొని విజయవంతం చేసిన అధికారులకు, సభ్య రైతులకు, పాలకవర్గం సభ్యులకు, సిబ్బందికి హృదయ పూర్వక ధన్యవాదములు తెలిపారు.

**మా**మిడి తోటలలో తేనె మంచు పురుగు / హపర్ / ఉధృతి వుంది. ఇప్పుడు యాజమాన్య చర్యలు తీసుకోవటం వలన ప్రధాన సీజన్ లో ఈ పురుగును నియంత్రించ వచ్చు. ధీనికి మోనోక్రోటోపాస్ 1.6 మిల్లీ, వేప నూనె 3 మిల్లీ లీటర్ నీటికి కలిపి స్ప్రే చేసుకోవచ్చు.

ప్రతీకారం తీర్చుకుంటే నీకు హాని చేసినవారితో నీవూ సమానమే , మన్నించగలిగితే వారికంటె నీవు ఎంతో అధికం

# మధ్యప్రదేశ్ బృందం ఏపిమాస్ సందర్శన

– సందిరి అనిత

**భో**పాల్ కేంద్రంగా పనిచేస్తున్న 'యాక్షన్ ఫర్ సోషల్ అడ్వాన్స్మెంట్' (ఏ ఎస్ ఏ) వాష్ ప్రాజెక్టు బృందం సెప్టెంబర్ నెల 12 , 13 తేదీలలో ఏపిమాస్ సంస్థను క్రాస్ లెర్నింగ్ కోసం సందర్శించారు. ఏపిమాస్ సంస్థ ద్వారా అమలు చేయబడుతున్న వాష్ ప్రాజెక్ కార్యక్రమాలను తెలుసు కోవడంలో భాగంగా మొదటి రోజు హైదరాబాద్ లోని ప్రధాన కార్యాలయంలో వారికి వివరించడం జరిగింది. ఏపిమాస్ సి ఇ ఓ శ్రీ సి. యస్. రెడ్డి ఏ ఎస్ ఏ బృందం ఉత్సాహాన్ని అభినందించి, ఏపిమాస్ సంస్థ ఆవిర్భావం, ప్రస్తుతం అమలు చేస్తున్న వివిధ కార్యక్రమాలను వివరించారు. వాష్ ప్రాజెక్ట్ మేనేజర్ శ్రీ కె. శ్రీనివాస్, అసిస్టెంట్ ప్రాజెక్ట్ మేనేజర్ బ్రహ్మచారి , అర్బన్ న్యూట్రిషన్ ప్రాజెక్ట్ మేనేజర్ ఎల్. భవాని వాష్ ప్రాజెక్ట్ పైలెట్ దశ నుండి ప్రస్తుతం అమలు చేస్తున్న కార్యక్రమాల వివరములు, సిబ్బంది ఉపయోగిస్తున్న యాప్‌ల గురించి తెలియజేశారు. ఏ ఎస్ ఏ బృందం రెండవ రోజు క్షేత్ర సందర్శన చేశారు.

**క్షేత్ర సందర్శన**

మెదక్ జిల్లాలో ఏపిమాస్ ఆధ్వర్యంలో వాటర్.ఆర్గ్ సంస్థ మద్దతుతో నీరు, పారిశుధ్యం, పరిశుభ్రత (వాష్) పై అమలు జరుగుతున్న కార్యక్రమాలను తెలుసుకోవటానికి ఏ ఎస్ ఏ బృందం మెదక్ పట్టణంలోని ఔరంగాబాద్ స్లమ్ సమాఖ్యలో క్షేత్ర సందర్శన కొరకు తేది:13.09.2024 నాడు పర్యటించింది.

ఈ కార్యక్రమంలో ఏపిమాస్ వాష్ ప్రాజెక్ట్ మేనేజర్ శ్రీ. కె. శ్రీనివాస్, వాష్ ప్రాజెక్ట్ జిల్లా సమన్వయకర్త శ్రీమతి సందిరి అనిత, పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ పట్టణ మిషన్ కో–ఆర్డినేటర్ శ్రీమతి సునీత, మెప్మా కమ్యూనిటీ ఆర్గనైజర్ దేవపాల, ఔరంగాబాద్ స్లమ్ సమాఖ్య రిసోర్స్ పర్సన్ శ్రీమతి స్వాతి , ఏ ఎస్ ఏ ప్రతినిధులు, స్వయం సహాయ సంఘ సభ్యురాళ్ళు పాల్గొన్నారు.

**స్వయం సహాయ సంఘాల సభ్యులతో సమావేశం**

ముందుగా ఏ ఎస్ ఏ బృందం ఎస్.హెచ్.జి. సభ్యులతో సమావేశంలో పాల్గొన్నారు. ఈ సమావేశంలో వాష్ లోన్ పొందే విధానం, తీర్మానం వ్రాసే విధానం, సంఘం పుస్తకాల నిర్వహణ, వాష్ లోన్ కోసం ఆన్ లైన్‌లో మొబైల్ ద్వారా అప్లై చేయు పద్దతి గురించి పూర్తిగా వివరాలు సంఘ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. సంఘం పుస్తకాలను, అందులో వాష్ లోన్ కొరకు వ్రాసి ఉన్న తీర్మానాలను పరిశీలించారు.

ఏ ఎస్ ఏ ప్రతినిధి స్వయం సహాయక సంఘ సభ్యులతో మీరు బ్యాంకులు, ఇతర సంస్థల ద్వారా తీసుకుంటున్న రుణాలను ఏ అవసరాలకు వినియోగించుకుంటున్నారని అడగగా అశ్విని ఎస్ ఎచ్ జి సభ్యురాలు ఎల్లమ్మ సమాధాన మిస్తూ "అప్పుగా పొందిన డబ్బులను మా జీవనోపాధి మార్గాలను అబివృద్ధి చేసుకోవటం కోసం, చిన్న తరహా వ్యాపారాల కోసం ఎక్కువగా వినియోగించుకోవటం ద్వారా ఆదాయం పొందుతున్నామని, తద్వారా క్రమం తప్పకుండా వాయిదాలను చెల్లిస్తున్నాము" అని తెలిపారు. కొంతమంది ఇతర సభ్యులు గృహ అవసరాల కోసం, పిల్లల చదువుల కోసం, వ్యవసాయ పెట్టుబడుల కోసం, అత్యవసర ఆరోగ్య అవసరాల కోసం కూడా ఈ రుణాలు ఉపయోగిస్తున్నామని తెలియజేశారు.

వాష్ రుణాల గురించి ఏ ఎస్ ఏ బృందం వారు ప్రశ్నించగా వాష్ టీం నిర్వహించిన శిక్షణా కార్యక్రమాల ద్వారా, స్లమ్ సమాఖ్య సమావేశాల్లో పాల్గొని నీరు, పారిశుధ్యము పరిశుభ్రత (వాష్) పై కల్పించిన అవగాహన కార్యక్రమాల ద్వారా వాష్ అవసరాల ప్రాముఖ్యతను గుర్తించి స్వయం సహాయ సంఘ సభ్యులు వివిధ రకాలుగా పొందుతున్న రుణాల నుండి కొంత భాగం వాష్ అవసరా లను మెరుగుపరచుకోవటం కోసం టాయిలెట్ నిర్మాణం,




టాయిలెట్ రేపర్, పరిశుభ్రమైన నీటి కోసం వాటర్ ఫిల్టర్, నీటి నిల్వ కోసం ట్యాంకులు, మంచి నీటి కనెక్షన్లు బాగు చేసుకోవటం మరియు నీటి పంపు ఏర్పాటు వంటి అవసరాల కోసం వినియోగించుకుంటున్నామని తెలిపారు. వాష్ లోన్ పొందాలంటే సంఘంలో చర్చించి సభ్యులందరి సమక్షంలో తీర్మానం వ్రాసే విధానం, ఆ తర్వాత మొబైల్ ద్వారా లోన్ అప్లై చేసే విధానం గురించి బృందం వారు సంఘం సభ్యులతో చర్చించారు.

**వాష్ రుణాల లబ్ధిదారుల నివాసాల సందర్శన**

సమావేశం అనంతరం ఏ ఎస్ ఏ బృందం వారు వాష్ ఋణం తీసుకున్న లబ్దిదారుల ఇళ్లకు వెళ్ళి పరిశీలించారు. భవానీ సంఘంలోని జి.లావణ్య ఇంటికి వెళ్ళి పరిశీలించగా గతంలో టాయిలెట్ సౌకర్యం లేక మరుగుదొడ్డి కొరకు బహిరంగ ప్రదేశాలకు వెళ్లవలసి వచ్చేది. ఆడపిల్లలు చాలా ఇబ్బందులు ఎదుర్కొనేవారని అందువల్ల వాష్ లోన్ తీసుకొని నూతన టాయిలెట్ నిర్మాణం చేసుకున్నాం అని తెలిపారు. ఇప్పుడు టాయిలెట్ సౌకర్యం ఉన్నందువల్ల ఎటువంటి ఇబ్బందులు లేవని ఆనందం వ్యక్తం చేశారు. వాష్ లోన్ సహాయంతో నిర్మించుకున్న టాయిలెట్ ను ఏ ఎస్ ఏ బృందం వారు పరిశీలించారు.

తర్వాత శ్రీనిక స్వయం సహాయక సంఘంలోని బి.కవిత ఇంటికి వాష్ టీంతో కలిసి ఎన్ జి ఓ బృందం వారు వెళ్ళటం జరిగింది. కవిత వాష్ లోన్ తీసుకొని నీటి నిల్వ కోసం సింటెక్స్ ట్యాంక్ కొనుగోలుచేసి సంబంధిత పైపు లైను కనెక్షన్లు, నల్లాలు ఏర్పాటు చేయటం జరిగిందని తెలియ జేసింది. గతంలో బకెట్లలో, డ్రమ్ములలో, తొట్టెలలో నీటిని నిల్వ ఉంచటం వల్ల ఈగలు, దోమలు , వివిధ రకాల క్రిములు ఉండేవని, ఆ నీటిని వాడటం వల్ల ఆరోగ్య సమస్యలు వచ్చేవని ఇప్పుడు సింటెక్స్ ట్యాంక్ ఏర్పాటు చేసుకున్న తర్వాత సమస్యలు తగ్గిపోయాయని వివరించింది.

తర్వాత వాష్ టీం – ఏ ఎస్ ఏ బృందం కలిసి శ్రీమాన్య ఎస్.హెచ్.జి. కి చెందిన టి.కావ్య , ఇతర లబ్ధిదారుల ఇళ్ళకు వెళ్ళి ఋణ వినియోగ తనిఖీ నిర్వహించటం జరిగింది. అక్కడ టాయిలెట్ రిపేర్, వాటర్ పైప్ లైన్ కనెక్షన్ వాటర్ ఫిల్టల్ వంటి ఋణ ఆస్తులను పరిశీలించి లబ్దిదారులతో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు.

**ఏ ఎస్ ఏ బృందం అభిప్రాయం**

ఇక్కడి మహిళలు స్వయం సహాయక సంఘాల్లో చేరి చాలా చైతన్యవంతులు అయ్యారని, స్వయం ఉపాధి మార్గాలను ఎంచుకొని స్థిరమైన జీవనోపాధులు అభివృద్ధి చేసుకుంటున్నారని, ఎన్నో ఏళ్లుగా ఉత్తమ పద్ధతులు అనుసరిస్తూ ఇతర రాష్ట్రాల వారికి ఆదర్శంగా నిలుస్తున్నారని ఏ ఎస్ ఏ బృదంవారు ప్రశంసించారు.

ఏపిమాస్ ఆధ్వర్యంలో వాటర్.ఆర్గ్ సంస్థ మద్దతుతో వాష్ టీం వారు పట్టణ స్లమ్ ఏరియాలలో నిర్వహిస్తున్న శిక్షణా కార్యక్రమాలు, అవగాహన కార్యక్రమాలు ఇక్కడి మహిళా సంఘాల్లోని మహిళల్లో నీరు, పారిశుధ్యము మరియు పరిశుభ్రత (వాష్) ఆవశ్యకతను గుర్తించి వాష్ అవసరాలను పెంపొందించుకునే దిశగా వారిని ముందుకు నడిపే విధంగా దోహదపడుతున్నాయని అభిప్రాయపడ్డారు. క్షేత్ర స్థాయిలో వాష్ కార్యక్రమాలు అమలు జరుగుతున్న తీరు పట్ల , వాష్ ఋణ వినియోగం పట్ల వారు సంతృప్తి వ్యక్తం చేశారు. ■

పాత స్నేహం బంగారం, కొత్త స్నేహం వజ్రం; కాని పాత స్నేహితులను మరువరాదు, వజ్రమైనా బంగారంలోనే పొదగాలి కదా!

# రైతు వేదిక ఎఫ్ పి ఓ ప్రథమ వార్షిక మహాసభ

నిర్మల్ జిల్లా కుబీర్ మండల, కుబీర్ రైతువేదిక మహిళా రైతు ఉత్పత్తిదారుల సంస్థ (ఎఫ్ పి ఓ) ప్రథమ వార్షిక సర్వసభ్య సమావేశాన్ని ఇటీవల నిర్వహించారు. మహిళా సంఘ మండల ఏపీసీఎల్ అధ్యక్షురాలు శ్రీమతి స్వప్న అధ్యక్షతన సమావేశం జరిగింది. మహిళా సాధికారత కోసం ప్రభుత్వం కృషి చేస్తుందని స్వప్న అన్నారు.

ఈ సమావేశంలో అధ్యక్షురాలు 2024-2025 సంవత్సరం ప్రణాళికను వివరిస్తూ సభ్యుల సభ్యత్వాన్ని 350 నుంచి 700కు పెంచుకోవాలని, 15 లక్షల నిధులు జమ సమకూర్చుకోవడం ద్వారా కేంద్ర ప్రభుత్వ సంస్థ ఎస్.ఎఫ్.ఏ.సి నుండి 15 లక్షల వరకు నిధులు మంజూరు చేయించుకుని, వ్యాపారాన్ని పెంచుకుని చిన్న రైతుల ఆదాయం పెరగడానికి కృషి చేయాలని తెలిపారు.

ఈ సందర్భంగా ఏపిమాస్ డైరెక్టర్ శ్రీ జాజున మురళి మాట్లాడుతూ రైతులు నష్టాలకు గురి కాకుండా రైతు ఉత్పత్తిదారుల సంస్థల ద్వారా రైతులే తమకు కావాల్సిన విత్తనాలు, పురుగు మందులు పొందవచ్చునని, రైతులు తాము పండించిన పంటకు గిట్టుబాటు ధరలు పొందవచ్చునని అన్నారు.

ఏపిమాస్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ విద్ మాట్లాడుతూ ఎఫ్ పి సి ఎల్ లో సభ్యత్వం తీసుకున్న రైతులు సంస్థ ఆధ్వర్యంలో అమ్మకాలు, కొనుగోళ్ళు చేయడం ద్వారా తమ వ్యవసాయ ఉత్పత్తులకు గిట్టుబాటు ధరతో పాటు, ఇతర అనేక సదుపాయాలు పొందవచ్చునని, సభ్యులకే కాకుండా కంపెనీకి కూడా ఆదాయం వస్తుందని అన్నారు.

ఏపిమాస్ జిల్లా సమన్వయకర్త ప్రవీణ్ వర్షా కాలంలో వ్యాధులు రాకుండా తగు జాగ్రతలు తీసుకోవాలని సూచించారు. అనంతరం సభ్యులకు దోమతెరలు పంపిణీచేశారు.

ఈ కార్యక్రమంలో ఏపిమాస్ ప్రాజెక్టు మేనేజర్ రాజేశ్వర్ అనిల్ ఆదిత్య, సి ఆర్ డి సంస్థ కోఆర్డినేటర్ భాగ్యలక్ష్మి, ఎల్ వి ప్రసాద్ నుండి అధికారులు ఎఫ్.బి.సి.ఎల్.ఐ ఓడి సభ్యులు రైతులు ఎఫ్ పిసిఎల్, సీఈఓ భావన, అకౌంటెంట్ సంఘాల సభ్యులు పలువురు పాల్గొన్నారు.

## కర్నూలులో ఏపిమాస్ 'వాష్' శిక్షణ

డి ఆర్ డి ఏ , టి టి డి ఎస్, ఏపిమాస్ ఆధ్వర్యంలో కర్నూలు జిల్లాలోని సెర్ప్, మెప్మా సిబ్బందికి పారిశుద్ధ్యంపై శిక్షణ కార్యక్రమాన్ని ఇటీవల నిర్వహించారు. కార్యక్రమానికి హాజరైన మెప్మా పీడీ శ్రీమతి నాగ శివలీల మాట్లాడుతూ పొదుపు గ్రూపులోని ప్రతి ఒక్క సభ్యురాలికి నీరు, పారిశుధ్యంపై అవగాహన కల్పించి వాటిని పాటించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. మెడికల్ ఆఫీసర్ శ్రీ నాగరాజు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు.

**కె.కోటపాడులో ...**

పారిశుద్ధ్యం, పరిశుభ్రత మెరుగు పర్చుకోవడం ద్వారా మంచి ఆరోగ్యాన్ని పొందవచ్చునని ఏపిమాస్ జిల్లా కోఆర్డినేటర్ సత్యవతి అన్నారు. కె.కోటపాడు వెలుగు కార్యాలయంలో వీఏవో, సీసీలతో నీరు, పారిశుద్ధ్యం, పరిశుభ్రతపై ఒక్కరోజు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఈ సందర్భంగా సత్యవతి మాట్లాడుతూ ప్రతి కుటుంబం వ్యక్తిగత మరుగుదొడ్డి నిర్మించుకోవాలని, ఆరు బయట మలవిసర్జనకు దూరంగా ఉండాలని కోరారు. సురక్షిత మంచినీటి వాడకం, ఇంటి పరిసరాల్లో మురుగునీటి నిల్వలు లేకుండా చూసుకోవడం ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చన్నారు. దోమల నివారణ ద్వారా మలేరియా, డెంగ్యూ వ్యాధుల నుంచి దూరంగాఉండవచ్చన్నారు. కార్యక్రమంలో ఏపీఎం వెంకటలక్ష్మి, డీఆర్డీఏ హెచ్.డి. వాష్ కోఆర్డినేటర్ పద్మావతి, స్త్రీనిధి స్టేట్ డైరక్టర్ బి.జయలక్ష్మి, సీసీలు పాల్గొన్నారు. ■

సాహసం బలాన్ని, స్నేహం ఐక్యతను, అనుభూతులను పంచుకోవడం ప్రేమను, శ్రద్ధ వహించడం అనుబంధాన్ని పెంచుతాయి

# ఎఫ్ పి ఓలలో మహిళలకు ఎదురవుతున్న సవాళ్ళు !

**దీ**నదయాళ్ అంత్యోదయ యోజన పథకంలో మహిళలను ప్రధాన స్రవంతిలో భాగస్వాములను చేసే విషయమై జాతీయ గ్రామీణ జీవనోపాధుల మిషన్ (ఎన్ ఆర్ ఎల్ ఎం) ఆధ్వర్యంలో 2024 సెప్టెంబర్ 20 వ తేదీన ఢిల్లీలో జాతీయ స్థాయి సదస్సును నిర్వహించారు. ఐ డబ్ల్యు డబ్ల్యు ఏ జి ఇ సంస్థ సహభాగస్వామిగా ఈ సదస్సును నిర్వహించారు.

నాలుగు ప్రధాన అంశాల సాధన ముఖ్య ఉద్దేశంగా ఈ సదస్సును నిర్వహించారు. గ్రామీణ పేదల భాగస్వామ్యం తో సుస్థిరాభివృద్ధి సంస్థల ఏర్పాటును ప్రోత్సహించడం, ఆర్థిక సమ్మిళనం, సుస్థిరాభివృద్ధిదాయక జీవనోపాధుల ఏర్పాటు, సామాజిక సమ్మిళనం, సామాజిక ఆర్థికాభివృద్ధి అనేవి ఆ నాలుగు అంశాలు.

ఈ సదస్సులో ఏపిమాస్ కన్సల్టెంట్ శ్రీమతి కళామణిని ఒక ప్యానలిస్ట్‌గా ఆహ్వానించారు. జీవనోపాధుల కార్యక్రమంలో లైంగికంగా ఎదురవుతున్న అవరోధాలు అనే అంశంపై జరిగిన చర్చాగోష్ఠిలో శ్రీమతి కళామణి ప్యానలిస్ట్‌గా పాల్గొన్నారు.

శ్రీమతి కళామణి దేశంలో ఎఫ్ పి ఓల స్థితిగతులను వివరిస్తూ, పురుషులతో కూడిన ఎఫ్ పి ఓల తో పోలిస్తే, మహిళా ఎఫ్ పి ఓల పరిస్థితి ఎలా వున్నదో పేర్కొన్నారు. మహిళా ఎఫ్ పి ఓలకు ఎదురవుతున్న సవాళ్ళు, అవరోధాల గురించి ఆమె ప్రస్తావిస్తూ, అందరు మహిళలతో కూడిన ఎఫ్ పి ఓల ఏర్పాటుకు ఎలాంటి వ్యూహాలు అవసరమో ఆమె వివరించారు.

ఇంతేకాకుండా, మిశ్రమ ఎఫ్ పి ఓలలో పురుషులతో సమాన సంఖ్యలో మహిళా సభ్యులు, నాయకురాళ్ళు, సబ్ కమిటిలలో సభ్యత్వం, సిబ్బంది వుండేలా చూడడం అవసరమని ఆమె పేర్కొన్నారు.

ఎన్ ఆర్ ఎల్ ఎం లోని జీవనోపాధుల విభాగం పూర్తిగా పురుషులతో నిండిపోవడాన్ని అడ్డుకోవడానికి ఏడు అంశాలను పాటించాలని ఆమె సూచించారు.




అవి: (1) మహిళా నాయకత్వ సంస్థలను బలోపేతం చేయడం (2) ఆర్థిక కార్యకలాపాలలో మహిళల ప్రాధాన్యానికి సవాళ్ళు విసురుతున్న లైంగిక ధోరణులను సరిదిద్దడానికి మహిళల నిర్ణయాత్మక పాత్రను ప్రోత్సహించడం (3) ఆర్థిక సాధికారత (4) సామర్థ్యం పెంపుదల, నైపుణ్యాభివృద్ధి (5) ఉత్పాదక వనరులను మహిళలకు అందుబాటులోకి తేవడం (6) జీవనోపాధుల వైవిధ్యీకరణ (7) లైంగిక స్పందనాత్మక పర్యవేక్షణ, మదింపు

ఈ వ్యూహాలు, చర్యల ద్వారా ఎన్ ఆర్ ఎల్ ఎం జీవనోపాధుల వ్యవస్థలో మహిళా సాధికారతకు సబబైన, సమ్మిళిత, సుస్థిరాభివృద్ధిదాయకమైన వాతావరణాన్ని కల్పించవచ్చునని శ్రీమతి కళామణి పేర్కొన్నారు. ■

మనిషి స్వభావం మారడం కష్టం , మార్చాలనుకోవడం అవివేకం , అంతకంటె వారితో నీవు వ్యవహరించే తీరు మార్చుకో

# ఢిల్లీ పీఠంపై ఉద్యమ మహిళ అతిశీ !

విద్యావేత్త... ఉద్యమాల ఉక్కు దీక్ష ... సమాజం పట్ల బాధ్యత... రాజకీయ చతురత... అన్నీ కలిపితే ఆతిశీ మార్లినా సింగ్. ఢిల్లీ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన అతిశీ... ఆ పీఠం అధిరోహించిన అతి పిన్న వయస్కురాలిగానూ చరిత్ర సృష్టించారు. సామాన్య మధ్యతరగతి కుటుంబం నుంచి వచ్చిన ఒక మహిళ... ఒక రాష్ట్ర ప్రభుత్వాధినేత కావడం ప్రజాస్వామ్య విశిష్ట ఫలంతోపాటు, వ్యక్తిగత శక్తి సామర్థ్యాల విజయ గాధకు ఒక దర్పణం. ఈ ప్రస్థానంలో పూల వర్షాలే కాదు... పార్టీ కోసం కఠిన పరీక్షలు, సవాళ్లు అన్నిటినీ స్వీకరించారు.

దేశ రాజధాని ఢిల్లీ నూతన ముఖ్యమంత్రిగా అతిశీ 21-09-2024 సాయంత్రం ప్రమాణ స్వీకారం చేశారు. రాజ్‌భవన్‌లో నిరాడంబరంగా ప్రమాణ స్వీకార కార్యక్రమం జరిగింది. లెఫ్టినెంట్ గవర్నర్ వినయ్ కుమార్ సక్సేనా ఆమెతో ప్రమాణం చేయించారు. దేశ రాజధానికి 8వ యువ ముఖ్యమంత్రి ఆమెనే కావడం విశేషం.

ఆతిశీ మార్లినా సింగ్... ఇప్పుడు ఈ పేరు దేశంలో ఒక సంచలనం. నవశకానికి శ్రీకారం. ఢిల్లీ ముఖ్యమంత్రి సింహాసనం అధిష్టించిన మూడో మహిళగానే కాదు... అక్కడి విద్యా వ్యవస్థను కొత్త పుంతలు తొక్కించిన వ్యక్తిగా... నవతరం మెచ్చిన రాజకీయ శక్తిగా ఎదిగిన నేపథ్యం ఆమెది.



దేశ రాజధానిలో పుట్టి పెరిగిన ఆతిశీ తల్లితండ్రులు విజయ్‌సింగ్ తోమర్, త్రిప్తా వాహి...ఢిల్లీ యూనివర్సిటీ ప్రొఫెసర్లు. పంజాబీ మూలాలున్న కుటుంబం. మార్క్స్, లెనిన్ కలిపి తమ కూతురి పేరులో 'మార్లినా' జోడించారు ఆతిశీ తల్లితండ్రులు. అయితే 2019 పార్లమెంటు ఎన్నికలకు ముందు తన ఇంటిపేరు తొలగించి, 'ఆతిశీ' మాత్రమే ఉంచుకున్నారు. 'ప్రజలు నా పని గురించి మాట్లాడాలి. నా వారసత్వం గురించి కాకూడదని భావించి ఆ నిర్ణయం తీసుకున్నా' అని ఓ సందర్భంలో చెప్పారామె.

**రేసులో ముందు...**

ఢిల్లీ కేబినెట్‌లో ఒకే ఒక్క మహిళా మంత్రి ఆతిశీ. సుదీర్ఘ రాజకీయ ప్రస్థానం లేకపోయినా... తొలిసారి మంత్రి పదవి చేపట్టినా... ఆమె ఎంతో పరిణతి కనబరిచారు. కల్కాజీ నియోజకవర్గం నుంచి గెలుపొంది... అసెంబ్లీలో అడుగుపెట్టిన ఆమెకు రాజకీయ గురువు 'ఆప్' (ఆమ్ ఆద్మీ పార్టీ) అధినేత కేజ్రీవాల్. అవినీతి ఆరోపణలపై గత మార్చిలో ఆయన అరెస్టయిన నాటి నుంచి ఆతిశీ... ఢిల్లీ రాజకీయాల్లో కేంద్ర బిందువయ్యారు. పార్టీని ముందుండి నడిపించారు. ఉప ముఖ్యమంత్రిగా ఉన్న మనీశ్ సిసోడియా అరెస్టు తరువాత... ఆయన స్థానంలో కేబినెట్‌లోకి వచ్చారు.

ముఖ్యమంత్రిగా ఎంపికయ్యే నాటికి ఆతిశీ 14 శాఖలను పర్యవేక్షిస్తున్నారు. వాటిల్లో 'ఆప్' ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న విద్యా శాఖతో పాటు కీలకమైన ఆర్థిక, ప్రణాళిక, స్త్రీ శిశు సంక్షేమం, నీటిపారుదల వంటి శాఖలు ఉన్నాయి.

కేజ్రీవాల్ బెయిలుపై బయటకు వచ్చాక తన పదవికి రాజీనామా చేస్తున్నట్టు ప్రకటించారు. దీంతో సీఎం రేసులో ఆయన సతీమణి సునీతా కేజ్రీవాల్‌తో పాటు సౌరబ్ భరద్వాజ్, గోపాల్ రాయ్, కైలాస్ గెహ్లోట్ పేర్లు పరిశీలనలోకి

మంచితనం అంటే అందరినీ సంతోషపెట్టడం అనికాదు, అది అసాధ్యం; ఎవరినీ నొప్పించకుండా వుండడమే మంచితనం

వచ్చాయి. చివరకు ఆతిశీకి పట్టం కట్టారు. వాస్తవానికి కేజ్రీ జైలుకు వెళ్లినప్పుడు ఆయన వారసురాలిగా ఆతిశీ పేరే వినిపించింది. అయితే జైలు నుంచే పరిపాలిస్తానని కేజ్రీ ప్రకటించడంతో నాడు ఆ ఊహాగానాలకు తెర పడింది.

**ఎందుకంత ప్రాధాన్యం...**

అటు పార్టీలో, ఇటు ప్రభుత్వంలో నెంబర్ వన్, టూగా ఉన్న కేజ్రీవాల్, మనీశ్ సిసోడియా అరెస్టులతో గందరగోళం ఏర్పడింది. ఇలాంటి విపత్కర పరిస్థితుల్లో పార్టీని, ప్రభుత్వాన్ని నడిపించేదెవరనే చర్చ మొదలైంది. ఆ సమయంలో అన్నీ తానై ముందుండి ప్రజలకు, కార్యకర్తలకు ధైర్యం ఇచ్చారు ఆతిశీ. వాగ్ధాటితో ప్రత్యర్థుల నోటికి తాళాలు వేయడంలో ఆమె దిట్ట. కేజ్రీపై ప్రతిపక్ష పార్టీ ఆరోపణలను, విమర్శలను సమర్థవంతంగా తిప్పికొట్టారు. తద్వారా పార్టీ శ్రేణుల్లో ఉత్సాహం నింపారు. సహచర మంత్రి సౌరభ్ భరద్వాజ్‌తో కలిసి పాలన గాడి తప్పకుండా చూసుకున్నారు. అదే సమయంలో లోక్‌సభ ఎన్నికలకు పార్టీని సమాయత్తం చేశారు. నిత్యం జనం మధ్యనే ఉంటూ, సాధ్యమైనన్ని సమావేశాలు పెట్టి, అరెస్టులతో మసకబారిన 'ఆప్' ప్రతిష్టను నిలబెట్టే ప్రయత్నం చేశారు. ప్రజల్లో పార్టీకి మద్దతు కూడగట్టేందుకు శ్రమించారు.

హరియాణా నుంచి ఢిల్లీకి రోజుకు వంద మిలియన్ గ్యాలెన్ల నీటిని విడుదల చేయకపోవడంతో గత జూన్‌లో నిరాహార దీక్షకు దిగారు. ఆరోగ్యం క్షీణించి ఆసుపత్రి పాలయ్యారు. పార్టీని పటిష్టం చేసి, సుస్థిర పాలన అందించ డానికి ఎంతటి ఒత్తిడినైనా భరించడానికి, ఎలాంటి సవాళ్లనైనా స్వీకరించడానికి ఎప్పుడూ సిద్ధంగా ఉండడం ఆతిశీ బలం.

**విద్యా విధానంపై చెరగని ముద్ర...**

'ఆప్'లో అందరికంటే ఉన్నత విద్యావంతురాలు ఆతిశీ. 2015లో నాటి విద్యాశాఖ మంత్రి సిసోడియాకు సలహాదారుగా వ్యవహరించడంవల్ల ఆ శాఖపై ఆమెకు పట్టు దొరికింది. ప్రభుత్వ విద్యా వ్యవస్థలో మార్పును కేజ్రీ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. ఆ క్రమంలో నూతన విద్యా విధానం రూపకల్పనలో, సిసోడియా సలహాదారుగా ఆతిశీ కీలక పాత్ర పోషించారు. ముఖ్యంగా ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధి, మెరుగైన పాఠ్యప్రణాళికలను రూపొందించడంలో ఎంతో పురోగతి సాధించారు. విద్యార్థుల్లో నైపుణ్యాభివృద్ధితో పాటు విలువలనూ నేర్పేందుకు కృషి చేశారు. ఒక రకంగా ఢిల్లీ ప్రభుత్వ పాఠశాలల ముఖచిత్రాన్ని మార్చిన ఘనత ఆమెది. మంత్రిగా బాధ్యతలు చేపట్టాక ఈ అనుభవం కలిసి వచ్చింది.

**ఏడేళ్లు శ్రమించి...**

ఆతిశీ మొదటి నుంచి చదువులో టాప్. ఢిల్లీ 'స్ప్రింగ్‌డేల్స్ స్కూల్'లో ప్రాథమిక విద్యాభ్యాసం తరువాత... 'సెయింట్ స్టీఫెన్స్ కాలేజీ'లో హిస్టరీతో డిగ్రీ (2001) పూర్తి చేశారు. స్కాలర్‌షిప్‌పై 'ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీ'లో మాస్టర్స్ చదివారు. 2005లో 'రోడ్స్ స్కాలర్‌షిప్'తో ఆక్స్‌ఫర్డ్‌లోని 'మగ్దాలెన్ కాలేజీ'లో డబుల్ మాస్టర్స్ పట్టా పొందారు.

'ఆప్'తో అనుబంధానికి ముందు ఆతిశీ మధ్యప్రదేశ్ లోని ఓ మారుమూల గ్రామంలో ఏడేళ్లు నివసించారు. అక్కడ ఓ స్వచ్ఛంద సంస్థతో కలిసి సేంద్రియ సాగు, ప్రగతిశీల విద్యావిధానంపై అధ్యయనం చేశారు. పలు ఎన్‌జీఓలతో కలిసి పని చేశారు. ఆ తరువాత 'ఆప్' సిద్ధాంతాలు, ఆశయాలు నచ్చి అధినాయకత్వంతో కలిసి ప్రయాణం మొదలుపెట్టారు. 2013 అసెంబ్లీ ఎన్నికల మేనిఫెస్టో రూపకల్పన కమిటీలో సభ్యురాలయ్యారు. పార్టీ విధాన రూపకల్పనలో కీలకంగా వ్యవహరించారు. తనపై నమ్మకం ఉంచి, అవకాశం ఇచ్చిన ప్రతిసారీ ఆమె తన సామర్థ్యాన్ని నిరూపించుకున్నారు. అందుకే సీఎం ఎవరని నిర్ణయించే క్షణంలో అధినేత ఆమె పక్షాన నిలిచారు.

ఈ సందర్భంగా ఆతిశీ మాట్లాడుతూ... 'ఢిల్లీకి ఒక్కరే సీఎం. అది కేజ్రీవాల్ మాత్రమే. మళ్లీ ఆయన్ను గెలిపించి, ముఖ్యమంత్రి పీఠంపై కూర్చోబెట్టడమే మా ముందున్న లక్ష్యం' అన్నారు. ఏదిఏమైనా మరి కొద్ది నెలల్లో ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ఆతిశీపై అతిపెద్ద బాధ్యతే పెట్టింది పార్టీ.

(ఆంధ్రజ్యోతి సౌజన్యంతో)

■

# భారీ వర్షాలకు పంటలలో తీసుకోవలసిన జాగ్రత్తలు

**ఆం**ధ్రప్రదేశ్‌లోని వివిధ జిల్లాల్లో ఆగస్టు 29 నుంచి భారీ నుండి అతి భారీ వర్షాలు కొనసాగాయి. ఈ కారణంగా బరువైన నల్లరేగడి నేలల్లో సాగుచేసే వరి, ప్రత్తి, కంది, మొక్కజొన్న, పెసర, మినుముతో పాటు తేలికపాటి ఎర్ర నేలల్లో సాగుచేసే వేరుశనగ పొలాల్లో నీరు నిలిచింది.

అధిక తేమ శాతం వలన పూత, కాత రాలటం, పంట పెరుగుదల కుంటుపడడంతో పాటు దిగుబడులు తగ్గి, పంట నాణ్యత కూడా లోపిస్తుంది. ఈ ప్రతికూల వాతావరణ పరిస్థితులలో వివిధ పంటల్లో రైతాంగం ఆచరించవలసిన యాజమాన్య పద్ధతులను యిక్కడ తెలుసుకుందాం.

**వరి పంట ... పరిశీలనలు**

- అధిక వర్షాలకు కృష్ణ, గుంటూరు, బాపట్ల , పశ్చిమ గోదావరి జిల్లాలలో 1.1 లక్షల హెక్టార్లలో పంట ముంపుకు గురైంది.
- ఈ జిల్లాలలో రైతులు ఎం.టి.యు 1318, ఎం.టి.యు 1061, ఎం.టి.యు 1062 మరియు బి.పి.టి 5204 రకాలను ఎక్కువగా సాగు చేశారు.
- ఎం.టి.యు 1318 రకం సుమారు 5 6 రోజుల వరకు ముంపును తట్టుకుంటుంది.
- ఎం.టి.యు 1061 రకం కూడా 6 , 7 రోజుల వరకు ముంపును తట్టుకుంటుంది.
- బి.పి.టి 5204 , ఇతర రకాలు 3 – 4 రోజుల వరకు ముంపును తట్టుకుంటాయి.
- ముంపుకు కొద్ది రోజుల ముందు ఎరువులు వేసిన వరి పొలాలలో నష్టం ఎక్కువగా ఉండే అవకాశం ఉన్నది.
- 3–4 రోజుల వరకు మాత్రమే నీట మునిగిన పొలాలలో నష్ట తీవ్రత తక్కువగా ఉంటుంది.వరిలో తీసుకోవలసిన జాగ్రత్తలు
- నీట మునిగిన పొలాలు త్వరగా పుంజుకోవడానికి 5 సెంట్ల నారుమడికి 1 కిలో యూరియా + 1 కిలో మ్యూరేట్ ఆఫ్ పొటాష్ పైపాటుగా వేయాలి. తరువాత లీటరు నీటికి 2 గ్రా. కార్బెండిజం + మాంకోజెబ్ కలిపి పిచికారీ చేయాలి.
- పిలకలు కట్టే దశలో నీరు బయటకు తీసిన వెంటనే ఎకరాకు 20 కిలోల యూరియా +20 కిలోల మ్యూరేట్ ఆఫ్ పొటాష్ పైపాటుగా వేయడం వల్ల పంట త్వరగా పుంజుకుంటుంది. నష్టం చాలా వరకు తగ్గుతుంది.
- ఈ వాతావరణంలో ఆశించే తెగుళ్ళ నివారణకు లీటరు నీటికి 1 గ్రా. కార్బెండిజం లేక 2గ్రా. కార్బెండిజం మాంకోజెట్ కలిపి పిచికారీ చేయాలి. డ్రోన్‌లను ఉపయోగించడం ద్వారా తక్కువ సమయంలో ఎక్కువ విస్తీర్ణం లో పిచికారీ చేసే అవకాశం ఉన్నది.



**ప్రత్తి పంట ... పరిశీలనలు**

- ఇటీవలి వర్షాల కారణంగా ఆంధ్రప్రదేశ్లోని నాలుగు ప్రధాన జిల్లాలు: ఎన్టీఆర్ జిల్లా, కర్నూలు, పల్నాడు , గుంటూరు జిల్లాలలో సుమారు 21,405 హెక్టార్లలో పత్తి పంటలు ముంపునకు గురయ్యాయి.
- కర్నూలు, పల్నాడు జిల్లాలలో పత్తి పంట పూత, పిందె దశలో ఉంది. ఈ పంటను తేలికపాటి నుండి మధ్యస్థ నల్ల నేలల్లో పండిస్తారు. ఇది ఈ దశలలో 3 నుండి 4 రోజుల వరకు ముంపును తట్టుకోగలదు.
- గుంటూరు , ఎన్టీఆర్ జిల్లాలలో, పత్తి పంట ఏపుగా

పెరిగే దశ (శాఖీయ దశ) నుండి గూడ (పూత) దశలో ఉంది. ఇక్కడ, మధ్యస్థ, భారీ నల్ల నేలల్లో పంటను సాగు చేస్తారు. ఇది 2 నుండి 3 రోజుల వరకు ముంపును తట్టుకోగలదు.

**పత్తిలో తీసుకోవలసిన జాగ్రత్తలు**

1. పంట నుండి నిలబడి ఉన్న అదనపు నీటిని తీసివేయాలి.
2. ఎండగా వున్న సమయంలో 1–2% పొటాషియం నైట్రేట్ ($KNO_3$) ద్రావణాన్ని వారం వ్యవధిలో రెండుసార్లు పిచికారీ చేయాలి.
3. అనుకూల పరిస్థితులు పునరుద్దరించబడిన తర్వాత, పూత, పిందె దశలో వున్న పంటకు ఎకరాకు 25–30 కిలోల యూరియా, 10 కిలోల మ్యూరేట్ ఆఫ్ పొటాష్ (MoP) కలిగిన ఎరువులను బూస్టర్ మోతాదులో పై పాటుగా వేయాలి.
4. ముందు జాగ్రత్త చర్యగా 90 రోజుల పంటలో కాయ తెగులును నివారించడానికి కాపర్ ఆక్సిక్లోరైడ్ (COC) 600 గ్రా/ఎకరానికి పిచికారీ చేయాలి.

   ఏపుగా పెరిగే దశలో (45 రోజుల వయస్సు ఉన్న పంటకు), ఆకుల మీద వచ్చే మచ్చ తెగుళ్ళను నివారించడానికి కార్బండజిమ్ మాంకోజెట్ మిశ్రమాన్ని 2.5 గ్రా/లీ పిచికారీ చేయాలి.

**మినుము, పెసర పంటలు ... పరిశీలనలు**

♦ మినుము మరియు పెసర పంటలు ఏపుగా పెరిగే దశ నుండి కాయ పరిపక్వ దశలలో ఉన్నాయి.

♦ ఇటీవలి భారీ వర్షాలకు కృష్ణా, గుంటూరు, బాపట్ల, ఎన్టీఆర్ జిల్లాల్లో పంట నీట మునిగింది.

**మినుము, పెసరలో తీసుకోవలసిన జాగ్రత్తలు**

1. ప్రభావిత పొలాల్లో అధికంగా నిలిచిపోయిన నీటిని బయటకు తీయాలి.
2. ఇనుము లోపాన్ని సరిచేయడానికి , సమర్ధంగా పంట కోలుకోవడానికి ఫెర్రస్ సల్ఫేట్ @ 5.0 గ్రా + సిట్రిక్ యాసిడ్ @ 0.5 గ్రా, యూరియా @ 20 గ్రా లీటరుకు పిచికారీ చేయాలి.
3. ఒక వారం తర్వాత 1% 19:19:19 లేదా 1–2% పొటాషియం నైట్రేట్ పిచికారీ చేయాలి.
4. పేరుకుళ్లు తెగులు మరియు, ఆకుమచ్చ వ్యాధులను నివారించడానికి హెక్సా కోనజోల్ 2 మి.లీ లేదా ప్రొపికోనజోల్ 1 మి.లీ లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలి.
5. మారుకా కాయ తొలుచు పురుగు నివారణకు వర్షం కురిసిన వారం తర్వాత క్లోరోఫైరిఫాస్ @ 2.5మి.లీ @ లేదా నేవాల్యూరాన్ @ 1మి.లీ / లీ నీటికి పిచికారీ చేయాలి.
6. వేరుకుళ్ళు తెగులు మరియు ఆకుమచ్చ తెగుళ్ళను నివారించడానికి హెక్సాకోనజోల్ 2 మి.లీ. లేదా ప్రొపికోనజోల్ 1 మి.లీ లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలి.
7. మారుకా కాయ తొలుచు పురుగు నివారణకు క్లోరోఫైరిఫాస్ @ 2.5 మి.లీ/@ లేదా నోవాల్యూరాన్ @ 1 మి.లీ/లీ నీటికి పిచికారీ చేయాలి.

**కంది పంట ... పరిశీలనలు**

♦ ఇటీవలి భారీ వర్షాల వల్ల కృష్ణా, గుంటూరు, బాపట్ల, ఎన్టీఆర్, కర్నూలు జిల్లాల్లో పంట నీటి ముంపునకు గురైంది.

**కందిలో తీసుకోవలసిన జాగ్రత్తలు**

1. ప్రభావిత ప్రాంతాలలో పొలాల్లో అధికంగా నిలిచిపోయిన నీటిని బయటకు తీయాలి.
2. ఇనుము లోపాన్ని సరి చేయడానికి, సమర్ధంగా పంట కోలుకోవడానికి ఫెర్రస్ సల్ఫేట్ @ 5.0 గ్రా + సిట్రిక్ యాసిడ్ @ 0.5 గ్రా లీటరుకు పిచికారీ చేయాలి.
3. ఎక్కువగా ముంపునకు గురైన పొలాల్లో నీరు తగ్గిన వెంటనే 20 కిలోల యూరియా / ఎకరానికి బూస్టర్ మోతాదులో వేయడం వల్ల పంట ఎదుగుదల పుంజుకుని నష్టాన్ని తగ్గించవచ్చు.

తమ సమస్యలను నీతో పంచుకునే వారిని చిన్నచూపు చూడకు: నీకు చెప్పడం వారు అసమర్థులై కాదు, నీమీద నమ్మకంతో

**వేరుశనగ ... పరిశీలనలు**

- వేరుశనగ పంట ఏపుగా పెరిగే దశ (40 రోజులు) నుండి కోత దశ వరకు (100 రోజులు) వుంది.
- ఎక్కువ వేరుశనగ విస్తీర్ణం వున్న ప్రాంతాలైన రాయల సీమ జిల్లాలు, నెల్లూరు, ప్రకాశం జిల్లాలలో ప్రస్తుత వర్షాలు పంటలకు ప్రయోజనకరంగా ఉన్నాయి.
- ప్రధానమైన రకాలు టిఏజి 24, కె 1812, టిసిజిఎస్ 1694, కొన్ని గుజరాత్ రకాలు సాగులో వున్నాయి.
- కోస్తా జిల్లాలలో, బరువైన నేలల్లో పండే పంటలు ఏపుగా పెరిగే దశలో 2-3 రోజుల పాటు నీటి ముంపును తట్టుకోగలవు. తేలికపాటి నేలల్లో సాగు చేసిన పంటలకు ప్రస్తుత వర్షాల వల్ల ప్రతికూల ప్రభావం పడలేదు.



**వేరుశనగలో తీసుకోవలసిన జాగ్రత్తలు**

1. సాధ్యమైన చోట పొలాల నుండి అదనపు నీటిని వెంటనే తీసివేయాలి.
2. ఆకుమచ్చ తెగుళ్లను నియంత్రించడానికి టెబుకోనజోల్ (200 మి.లీ/ ఎకరాకు) లేదా హెక్సాకొనజోల్ 400 మి.లీ/ ఎకరాకు పిచికారీ చేయండి.
3. ఐరన్ లోపాన్ని సరిచేయడానికి ఫెర్రస్ సల్ఫేట్ 5గ్రా/లీ తో పాటు సిట్రిక్ యాసిడ్ 1 గ్రా/లీ పిచికారి చేయాలి.
4. పంట కోతకు సిద్ధంగా ఉన్న చోట వర్షాలు ఆగే వరకు పంట కోత ఆలస్యం చేయాలి.

**మొక్కజొన్న పంట ... పరిశీలనలు**

- మొక్కజొన్న పంట 50 నుండి 90 రోజుల దశలో ఉన్నది అంటే శాఖీయ. పూత, గింజ గట్టిపడు దశలలో ఉన్నది.
- తుపాను కారణంగా గుంటూరు, బాపట్ల, ఎన్టీఆర్‌జిల్లా, మచిలీపట్నం, గోదావరి జిల్లాలు, శ్రీకాకుళం తదితర జిల్లాల్లో పంట ముంపునకు గురి అయింది.
- రెండు రోజులకు మించి పొలాల్లో నీరు నిలిస్తే నష్టం తీవ్రత ఎక్కువగా ఉంటుంది.
- మొక్కజొన్న పంట పుష్పించే దశలో ఉండి రెండు రోజుల పాటు నిరంతరాయంగా వర్షాలు కురిస్తే దిగుబడిపై ప్రభావం చూపుతుంది.
- వ్యవసాయశాఖ సమాచారం ప్రకారం, కొన్ని ప్రాంతాలలో (ఆంధ్రప్రదేశ్లోని అత్యల్ప వర్షపాత, దక్షిణ వ్యవసాయ శీతోష్ణస్థితి మండలాలు), మొక్కజొన్న పెరుగుదలకు తేలికపాటి వర్షం ప్రయోజనకరం.

**మొక్కజొన్నలో తీసుకోవలసిన జాగ్రత్తలు:**

- ఎట్టి పరిస్థితుల్లోనూ 48 గంటల్లో పొలంలో నిలిచి పోయిన నీటిని తీసివేయాలి.
- ఎక్కువ కాలం పంట నీట మునిగితే దిగుబడిపై ప్రభావం చూపుతుంది.
- నిలిచిన నీటిని తీసివేసిన తర్వాత, పంటపై 2% యూరియా (10 కిలోలు/హెక్టార్) లేదా 1% పొటాషియం నైట్రేట్ (5 కిలోలు/హెక్టారు) పిచికారీ చేయడం వల్ల పంట త్వరగా కోలుకుంటుంది.
- నీటి ముంపు, వాతావరణంలో అధిక తేమ కారణంగా వ్యాధులు (కాండం/ వేరుతెగులు, గింజ బూజు తెగులు) రావడానికి అవకాశం ఉంది. కార్బెండజిమ్ @ 2-3 గ్రాములు లేదా మెటాలాక్సిల్ 35% డబ్ల్యుఎస్ @ 2 గ్రాములు లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలి.
- వీలునుబట్టి, డ్రోన్ల సాయంతో తక్కువ సమయంలో ఎక్కువ విస్తీర్ణంలో పిచికారీ చేయవచ్చు.

***- డాక్టర్ పాలడుగు వెంకట సత్యనారాయణ***

*(పరిశోధన సంచాలకులు -ఆచార్య ఎస్. జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం)*

■

**నమ్మితే మౌనం కూడా చక్కగా అర్థమవుతుంది, నమ్మకం లేకుంటే ప్రతి మాట అపార్థంగానే వినిపిస్తుంది**

# కారుమంచి సొసైటీ సి ఇ ఓ పై వేటు!

**టం**గుటూరు మండలం కారుమంచి ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం (సొసైటీ) ముఖ్య కార్యనిర్వహణాధికారి (సి ఇ ఓ) ఆత్మకూరి శ్రీకాంత్‌పై వేటు పడింది. సొసైటీ నిధులు రూ. 55.74 లక్షలను దిగమింగినందుకు ఆయన్ను ఉద్యోగం నుంచి శాశ్వతంగా తొలగించారు.

సొసైటీలో చోటు చేసుకున్న అక్రమాలపై జరిగిన విచారణలో శ్రీకాంత్ దోషిగా తేలారు. దీంతో ఆయనపై చర్యలు తీసుకునేందుకు సొసైటీ పర్సన్ ఇన్‌చార్జి పలుమార్లు నోటీసులు జారీచేసినా ఆయన స్పందించలేదు. దీంతో శ్రీకాంత్‌ను ఉద్యోగం నుంచి తొలగించేందుకు అనుమతించాలని సొసైటీ పీఐసీ మాలకొండయ్య జిల్లా స్థాయి ఎంపవర్‌మెంట్ కమిటీకి నివేదించారు.

దీంతో పీడీసీసీ బ్యాంకు అధికార పర్సన్ ఇన్‌చార్జిగా ఉన్న జాయింట్ కలెక్టర్ శ్రీ గోపాలకృష్ణ అధ్యక్షతన డీఎల్ఈసీ సమావేశం నిర్వహించి శ్రీకాంత్‌ను ఉద్యోగం నుంచి తొలగించేందుకు ఆమోద ముద్ర వేసింది.

**రూ. 55.74 లక్షలు గోల్‌మాల్**

కారుమంచి సొసైటీలో సి ఇ ఓ శ్రీకాంత్ భారీ అక్రమాలకు పాల్పడ్డారని, ఆరేళ్లపాటు సొసైటీ ఆడిట్ జరగకుండా అడ్డుకున్నారని, సొసైటీలో మూడేళ్ల రికార్డులను మాయం చేశారన్నవి ముఖ్యమైన ఆరోపణలు.

అనంతరం అప్పటి డీసీవో రాజశేఖర్ చొరవతో ఆడిట్ నిర్వహించారు. ఆడిట్‌లో భారీ మొత్తంలో నిధులు గల్లంతైనట్లు తేలింది. దీంతో ఆ అక్రమాలపై విచారణకు ఆదేశించారు. విచారణాధికారిగా ఒంగోలు డీఎల్‌సీవో కార్యాలయ అదనపు రిజిస్ట్రార్ శ్రీ కోట వీరయ్యను నియమించారు.

విచారణలో శ్రీకాంత్ సొసైటీ నిధులు రూ. 55.74 లక్షలు స్వాహా చేసినట్లు తేలింది. 45 మంది రైతుల నుంచి వసూలు చేసిన రూ. 43.18 లక్షలు బ్యాంకులో జమ చేయలేదని తేలింది.

బకాయి మొత్తం వసూలు చేయకుండా మార్టిగేజ్ బాండు విడుదల చేసి రూ. 58,500, పీడీసీసీబీ ఎం.నిడమానూరు శాఖ నుంచి రూ. 6లక్షలు స్వాహా చేశారని, నిబంధనలకు విరుద్ధంగా జీతాల పేరుతో రూ. 50,698, మరోసారి రూ. 1.20 లక్షలు, ఇంకోసారి రూ. 4.18 లక్షలు డ్రా చేసినట్లు విచారణలో వెల్లడైంది. ఈ మొత్తాన్ని 18 శాతం వడ్డీతో శ్రీకాంత్ నుంచి వసూలు చేయాలని విచారణాధికారి సిఫార్సు చేశారు.



**ప్రాసిక్యూషన్‌కు అనుమతి**

సొసైటీ నిధులు స్వాహా చేసినందుకు శ్రీకాంత్‌ను ప్రాసిక్యూట్ చేసేందుకు కలెక్టర్ ఆమోదం తెలిపారు. దీంతో శ్రీకాంత్‌పై టంగుటూరు పోలీస్ స్టేషన్‌లో క్రిమినల్ కేసు కూడా నమోదైంది.

శ్రీకాంత్ స్వాహా చేసిన మొత్తాన్ని అతని నుంచి వసూలు చేసేందుకు ఒంగోలు డివిజనల్ సహకారాధికారి రాజశేఖర్ సర్‌ఛార్జి నోటీసులు జారీ చేశారు. సర్‌ఛార్జి విచారణకు శ్రీకాంత్ డుమ్మా కొట్టారు. దీంతో జేసీ ఉత్తర్వుల

మేరకు శ్రీకాంత్‌ను ఉద్యోగం నుంచి తొలగిస్తూ సొసైటీ పీఐసీ మాలకొండయ్య ఉత్తర్వులు జారీచేశారు.

**దొడ్డవరం సొసైటీలో ...**

**మ**ద్దిపాడు మండలం దొడ్డవరం ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం (సొసైటీ)లో భారీ కుంభకోణం జరిగినట్లు బయటపడింది. సొసైటీ నిధులు అరకోటికి పైగా స్వాహా చేశారని తెలుస్తున్నది. లాభాల్లో నడుస్తున్న సొసైటీ నష్టాల బాట పట్టింది.

రైతుల నుంచి వసూలు చేసిన మొత్తాలకు సంబంధించి వంద రసీదులు ఉన్న పుస్తకం మాయమైంది. ఒకే నంబరు రసీదుతో ఇద్దరు ముగ్గురు రైతుల నుంచి డబ్బులు వసూలు చేసి కైకర్యం చేశారు. రైతుల నుంచి వసూలు చేసిన రుణ బకాయిలు, షేర్ ధనాన్ని కూడా స్వాహా చేశారు. సొసైటీలో జరిగిన నిధుల దుర్వినియోగం, అక్రమాలు పీడీసీసీ బ్యాంకు అసిస్టెంట్ మేనేజర్/ సూపర్‌వైజర్ల త్రైమాసిక తనిఖీ నివేదికలతో వెలుగులోకి వచ్చాయి.

ఈ నివేదికలను పరిశీలించిన బ్యాంకు సి ఇ ఓ శ్రీ కోటిరెడ్డి విచారణ చేయించాలని డీసీవోకు సిఫార్సు చేశారు. దీంతో డీసీవో సమగ్ర విచారణకు ఆదేశించారు. విచారణాధికారిగా ఒంగోలు సబ్ డివిజనల్ సహకారాధికారి మాలకొండయ్యను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

**తనిఖీలు లేనందునే అక్రమాలు**

బ్యాంకు అధికారులు సొసైటీలను నిబంధనల ప్రకారం సందర్శిస్తూ తనిఖీ నివేదికలు సమర్పించనందునే నిధుల స్వాహాపర్వం యథేచ్ఛగా కొనసాగుతోంది. బ్యాంకు సూపర్‌వైజర్లు ప్రతి మూడు నెలలకు, మేనేజర్ కనీసం సంవత్సరానికి ఒకసారి, జోనల్ మేనేజర్లు ప్రతి ఆరు నెలలకు సొసైటీలను సందర్శించాలి. లావాదేవీలను పరిశీలించి తప్పులు ఉంటే ప్రత్యేక నివేదిక ద్వారా బ్యాంకు సీఈవోకు సమర్పించాలి. అయితే అటువంటి పరిస్థితి లేకపోవడంతో సొసైటీల్లో నిధుల దుర్వినియోగం ఎక్కువైంది.

**విచారణకు ఆదేశం**

మద్దిపాడు మండలం దొడ్డవరం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో జరిగిన నిధుల కుంభకోణం ఆరోపణలను నిగ్గుతేల్చేందుకు విచారణకు ఆదేశించినట్లు జిల్లా సహకారాధికారి బి.శ్రీనివాసరెడ్డి తెలిపారు.

దొడ్డవరం సొసైటీలో కుంభకోణం' శీర్షికన బుధవారం ప్రచురితమైన కథనానికి ఆయన వివరణ ఇచ్చారు. రెండు నెలల్లోపు విచారణ పూర్తి చేసి సమగ్ర నివేదిక సమర్పించాలని విచారణాధికారిని ఆదేశించినట్లు తెలిపారు. అది అందిన వెంటనే ఆంధ్రప్రదేశ్ సహకార సంఘాల చట్టం 1964 ప్రకారం ఆరోపణలు ఎదుర్కొంటున్న వారిపై సివిల్, క్రిమినల్, క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామని డీసీవో తెలిపారు.

**ముప్పాళ్ళపాడు సొసైటీలో ....**

**పీ**డీసీసీ బ్యాంకు కనిగిరి శాఖ పరిధిలోని హనుమంతునిపాడు మండలం ముప్పాళ్లపాడు ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘంలో భారీ అక్రమాలు చోటు చేసుకున్నాయి. 2023–24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి నిర్వహించిన ఆడిట్‌లో అనేక అక్రమాలు వెలుగు చూశాయి.

ఇప్పటికే 1.20 కోట్ల రూపాయల నష్టాల్లో ఉన్న సొసైటీ తాజాగా వెలుగు చూసిన అక్రమాలతో మరింత ఇబ్బందుల్లోకి వెళ్లింది. వివిధ రూపాల్లో సొసైటీ నిధులు స్వాహా చేశారు. 258 మంది రైతులకు ఇప్పించిన రుణాలు 1.60 కోట్ల రూపాయలకు సంబంధించిన బాండ్లు కనిగిరి బ్యాంకు శాఖలో గల్లంతయ్యాయి. ఈ మొత్తం వసూలు ప్రశ్నార్థకంగా మారింది. 1,290 మంది రైతుల రుణ బకాయిలు వాయిదా మీరి పోవడంతో వాటికి సంబంధించి సుమారు 4 కోట్ల రూపాయలు సొసైటీ వదులుకోవాల్సి వస్తోంది. రుణాలకు సంబంధించి రైతులు చెల్లించాల్సిన వడ్డీ మొత్తాలను తక్కువగా వసూలు చేసినట్లు చూపించి మిగతా స్వాహా చేశారు.

సొసైటీలో జరిగిన ఈ అక్రమాలపై ఆడిటర్ కె.వెంకటేశ్వర్లు ప్రత్యేక నివేదికను సమర్పించారు. ఈ మొత్తాలను పాలకవర్గం, సీఈవో నుంచి 18 శాతం వడ్డీతో

వసూలు చేయమని, అక్రమాలను తేల్చేందుకు సమగ్ర విచారణ జరిపించాలని ఒంగోలు డివిజనల్ సహకారాధికారి పి.రాజశేఖర్ డీసీవో బి.శ్రీనివాసరెడ్డిని కోరారు. తగు చర్యల కోసం ఈ ప్రత్యేక నివేదికను పీడీసీసీ బ్యాంకు సీఈవోకు పంపినట్లు ఒక ప్రశ్నకు సమాధానంగా డీసీఏవో చెప్పారు.

**అక్రమాలు ఇవీ...**

సొసైటీలో జరిగిన పలు అక్రమాలకు సొసైటీ పాలకవర్గం, సీఈవోలను బాధ్యులను చేశారు.

నిబంధనలకు విరుద్ధంగా సొసైటీలో రోజువారి కూలి కింద ఒకరిని నియమించి అతనికి రూ.36 వేలు చెల్లించారు. ఈ మొత్తాన్ని పాలకవర్గం నుంచి వసూలు చేయాలని సిఫార్సు చేశారు.

స్వల్పకాలిక వ్యవసాయ రుణాలు వసూలులో 14 మంది రైతుల నుంచి రూ.3,89,152 రావాల్సి ఉండగా రూ.1,59,087 మాత్రమే వసూలు చేసినట్లు రికార్డుల్లో పేర్కొన్నారు. మిగిలిన రూ.2,08,855 రైతుల నుంచి అసలు నిజంగా వసూలు చేయలేదా? లేక వసూలు చేసి దిగమింగారా అన్నది తేలాల్సి ఉంది.

ఇద్దరు రైతులకు సంబంధించి హెచ్ఎండీ డిపాజిట్లు లేనప్పటికీ ఉన్నట్లుగా రికార్డుల్లో చూపించి ఆ మొత్తం లోనుకు జమ చేసినట్లు లెక్కలు రాసి స్వాహా చేశారు.

సొసైటీలో రెండు గదులు మరమ్మతుల కోసం రూ.1,83,620 వ్యయం చేసినట్లు చూపించారు. దీనికి సంబంధించిన అంచనాలు, ఎంబుక్ లేనందున ఆ మొత్తాన్ని పాలకవర్గం, సీఈవో నుంచి వసూలు చేయనున్నారు.

51 మంది రైతులకు సంబంధించి సుమారు రూ.కోటికి పైగా రుణం నుంచి వడ్డీ లేకుండా కేవలం అసలు మాత్రమే వసూలు చేసినట్లు నమోదు చేశారు. ఈ రుణాలకు సంబంధించి నిజంగా రైతుల నుంచి వడ్డీ వసూలు చేయలేదా లేక వసూలు చేసి స్వాహా చేశారా అన్నది విచారణలో తేలాల్సి ఉంది.

**ఉపాధి పనుల్లో అవకతవకలు**

**మ**హాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంలో భాగంగా దోర్నాల మండలంలో చేపట్టిన పనుల్లో కోటి అరవై నాలుగు లక్షలకు పైగా అవకతవకలు జరిగినట్లు సామాజిక తనిఖీ బృందం తేల్చింది. స్థానిక నూతన ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో ఎంపీడీవో నాసర్ రెడ్డి అధ్యక్షతన ఉపాధి పనులపై సామాజిక తనిఖీ ప్రజావేదికను నిర్వహించారు. ఈ వేదికలో ఎన్ఆర్ఈజీఎస్ ప్రాజెక్టు డైరక్టర్ అర్జున్‌రావు పాల్గొన్నారు. ఈ క్రమంలో సామాజిక బృందం కొద్ది రోజులుగా ఆయా గ్రామాల్లో ఉపాధి పనులను పరిశీలించగా అంతా డొల్లగా కనిపించిందని సభ దృష్టికి తీసుకొచ్చారు.

మండలంలో 2023 ఏప్రిల్ నుంచి 2024 ఏప్రిల్ వరకు ఈజీఎస్ కింద 495, పంచాతీరాజ్ శాఖ ద్వారా 24, ఆర్‌డబ్ల్యూఎస్ 3, ఐటీడీఏ 22 మొత్తం 544 పనులకు గానూ రూ.16,40,56,660లు విలువైన పనులు జరగ్గా, రూ.1,64,09,328లు అక్రమాలు జరిగినట్లు సామాజిక తనిఖీ బృందం ప్రజావేదికలో వెల్లడించింది.

ప్రధానంగా మొక్కలు ఒక్కటీ కనిపించలేదని, గ్రామంలో లేనివారు, చనిపోయినవారికి మస్టర్లు వేశారని, కందకం పనుల్లో కొలతల్లో చాలా వ్యత్యాసం కనిపించిందని చెప్పారు. అయితే మొక్కలు నాటించామని, వానలు లేక అన్నీ చనిపోయాయని ఎన్ఆర్ఈజీఎస్ క్షేత్ర స్థాయి సిబ్బంది ప్రజావేదికలో తెలపడం గమనార్హం.

చెరువులు, కొండ అంచున తీసిన కందకాల్లో వర్షాలు కురవడం వల్ల మట్టి పేరుకు పోయి కొలతలకు రావడం లేదని సమాదానమిచ్చారు. అయితే పనులు చేసినప్పుడు ఫోటోలు తీసి ఉంటారు కదా చూపించమని అడిగితే సమాధానం సక్రమంగా రాలేదు.

దీంతో పీడీ అర్జున్‌రావు రికవరీకి సిఫారసు చేస్తామన్నారు. మొక్కల విషయంలో నిన్న మొన్నటి వరకు వర్షాలు లేవన్నారు కాబట్టి మరో పదిహేను రోజుల్లో తిరిగి నాటించాలన్నారు. లేకపోతే తగిన చర్యలు తీసుకుంటామన్నారు.

(ఆంధ్రజ్యోతి సౌజన్యంతో...)

■

# క్యారెట్ సాగుతో అంచనాలను మించి ఆదాయం!

దేశంలో రైతులు ఇటీవలి కాలంలో పాత పద్ధతులను మార్చుకుని లాభాలను అందుకుంటున్నారు. ఈ క్రమంలో ఏడాదికి కోటి ఆదాయంగా పొందుతున్న పంజాబీ రైతు సక్సెస్ స్టోరీ గురించి ఇప్పుడు తెలుసుకుందాం..

ఇప్పుడు తెలుసుకోబోతున్నది పంజాబ్ కపుర్తలాలోని పరమజిత్‌పురా గ్రామానికి చెందిన రైతు భూమన్ సింగ్ గౌరా గురించే. దశాబ్దాల పాటు సాంప్రదాయ వ్యవసాయంలో ఉన్న ఆయన జీవితాన్ని క్యారెట్ సాగు మార్చేసింది.



6 మంది తోబుట్టువులలో చిన్నవాడైన భూమన్ సింగ్ తండ్రి తాతల దారిలో వ్యవసాయాన్నే నమ్ముకున్నాడు. అయితే వరి సాగు నుంచి క్యారెట్ సాగుకు మారిన సింగ్ గౌరా ఇప్పుడు ఏడాదికి కోటి రూపాయల వరకు సంపాదిస్తూ కుటుంబ జీవన ప్రమాణాన్ని పెంచారు. భూమన్ సింగ్ బీఏ రెండో సంవత్సరం తర్వాత చదువు ఆపేయాల్సి వచ్చింది. కాలేజీ ఫీజు కట్టలేక ఆయన తన కుటుంబంతో కలిసి వరి, గోధుమ పొలాల్లో పని చేయడం ప్రారంభించాడు. ఆ సమయంలోనే క్యారెట్ సాగు గురించి ఆసక్తి కలిగింది.

కపుర్తలా జిల్లాలోని అల్లుపూర్ అంటే పరమజిత్‌పురా క్యారెట్ సాగుకు ప్రసిద్ధి. అందుకే తాను కూడా క్యారెట్ సాగులో విజయం సాధించాలని భావించి తొలుత కొద్దిపాటి భూమిలో కూరగాయలు సాగు చేస్తున్న రైతును ఆశ్రయించాడు. అయితే సదరు రైతు నుంచి ఎలాంటి సహకారం అందలేదు. అయితే పట్టువదలని భూమన్ క్యారెట్ వ్యవసాయానికి మారి విజయాన్ని సొంతం చేసుకున్నాడు. ఈ క్రమంలో తొలుత 4.5 ఎకరాల భూమిలో క్యారెట్ సాగు ప్రారంభించాడు. నేడు భూమన్ కుటుంబం ఈ సాగును 80 ఎకరాలకు విస్తరించింది. వారి కుటుంబం కేవలం క్యారెట్ పండించడమే కాకుండా విత్తనాలను కూడా విక్రయిస్తోంది. చిన్నప్పుడు బాగా చదువుకుని విదేశాలకు వెళ్లి ఉద్యోగం చేయాలని కలలు కన్న భూమన్ సింగ్ ప్రస్తుతం స్వదేశంలోనే క్యారెట్ సాగుతో గొప్ప విజయాన్ని సొంతం చేసుకున్నాడు. అలా 1993లో సాగు ప్రారంభించి 30 ఏళ్లుగా విజయపరంపరను కొనసాగిస్తున్నారు.

వాస్తవానికి ఈ విజయం సాధించటానికి వెనుక పెద్ద కసరత్తే ఉంది. అవును... ఇతర రైతులు సహాయం అందించటానికి నిరాకరించిన తర్వాత పుస్తకాలు చదవటం ద్వారా క్యారెట్ సాగులోని మెళకువలు, సమస్యల గురించి భూమర్ సింగ్ తెలుసుకున్నారు.

అలాగే సమీపంలోని వ్యవసాయ విశ్వవిద్యాలయాన్ని సందర్శించి అవసరమైన జ్ఞానాన్ని కూడా పొందారు. ఆ తర్వాత తన కుటుంబానికి చెందిన 4.5 ఎకరాల భూమిలో ధైర్యంగా క్యారెట్ విత్తనాలు నాటి ప్రయాణాన్ని మొదలు పెట్టారు. నాణ్యమైన, రుచికరమైన క్యారెట్ దిగుబడిలో ప్రసిద్ధి పొందటంతో విక్రేతలు పొలం వద్దకే వచ్చి సరకు కొనుక్కెళ్లటం ప్రారంభించారు.

ప్రస్తుతం భూమన్ సింగ్ క్యారెట్ విత్తనాలను కిలో రూ.1000 నుంచి రూ.1500 వరకు విక్రయిస్తున్నారు. మొత్తం సాగు చేస్తున్న 80 ఎకరాల్లో.. 37 ఎకరాల భూమి భూమన్ సింగ్‌కు చెందినది.

క్యారెట్లు సెప్టెంబర్ 15 నుంచి అక్టోబర్ 15 వరకు విత్తుతారు మరియు 90 నుంచి 100 రోజుల తర్వాత కోతకు సిద్ధంగా ఉంటాయి. ఎకరానికి సుమారు 110 క్వింటాళ్ల దిగుబడిని సాధిస్తున్నారు. ■

నీవంటె ఇష్టపడడం వేరు, గౌరవించడం వేరు; ఇష్టపడే వారెందరో, గౌరవించే వారు కొందరే, గౌరవం పొందడమే గొప్పతనం

# ఆస్తి పొందిన సంతానం ఆదరించకుంటే.. ఆస్తి వెనక్కు!

**ఆ**స్తులను తమ పేరు రాయించు కున్న కొడుకులు. ఆ తర్వాత తల్లిదండ్రులను పట్టించుకోవడం మానేస్తున్నారు. ఇండ్ల నుంచీ వెళ్లగొడుతున్నారు. ఇలాంటి ఘటనలు అనేకం వెలుగు చూస్తున్నాయి. అయితే వారసులు వారి ఆస్తిని రాయించుకొని వదిలేస్తే చర్యలు తీసుకునే అధికారం, హక్కులు ఉన్నాయి. సీనియర్ సిటిజన్లు తమ ఆస్తిని తిరిగి పొందేందుకు చట్టాలు ఉన్నాయి. గిఫ్ట్ డీడ్స్ చేయించుకుంటే రద్దు చేయించేందుకు అవకాశాలు ఉన్నాయి. బెంద్రం రాజవ్వ అనే వృద్ధురాలు తన భూమిని అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసుకున్న తన కొడుకు నుంచి తిరిగి భూమిని సీనియర్ సిటిజన్ చట్టం ద్వారా తిరిగి పొందడంలో విజయం సాధించింది.

**రాజవ్వ విజయం**

సిద్ధిపేట జిల్లా సంగునూరు మండలం ముందురాయి. గ్రామానికి చెందిన బెంద్రం రాజవ్వను ఆమె పెద్ద కుమారుడు ఎలాంటి వివరాలు చెప్పకుండా రిజిస్టేషన్ తహశీల్దార్ ఆఫీస్‌కు తీసుకెళ్లాడు. 3.2.1 ఎకరాల భూమిని ఏదాదిన్నర క్రితం రిజిస్ట్రేషన్ చేసుకున్నాడు. కొద్ది రోజుల తర్వాత తను పెద్ద కుమారుడి చేతిలో మోసపోయానని ఆమె గుర్తించింది.

తన బాగోగులు పెద్ద కుమారుడు చూడట్లేదని సిద్ధిపేట ఆర్డీవో ఆఫీస్‌లో సీనియర్ సిటిజన్ చట్టం కింద ఫిర్యాదు చేసింది. సదరు ఆర్డీవో ఆర్డర్ సంపాదించి ఒక సంవత్సర కాలంగా ప్రభుత్వ ఆఫీసుల చుట్టూ తిరిగింది. ఆఖరికి ధరణి పోర్టల్లో టీఎం24 కోర్టు పీపీబీ కింద అప్లికేషన్ పెట్టి చివరగా తన భూమిని కొడుకు మంచి స్వాధీనం చేసుకుంది.

తన ఆస్తిని అక్రమంగా కొట్టేసే ప్రయత్నం చేసిక పెద్ద కొడుకుకి 80 ఏళ్ళ రాజవ్వ గుణపాఠం చెప్పింది. తనకు మరో కుమారుడు, ములో కూతురు కూడా ఉన్నారు. వారి సహకారంతో వృద్ధాప్యంలో జరిగిన మోసాన్ని మరొకరికి ఇదే విధంగా జరగకూడదని పోరాడి చట్టాన్ని విజయం సాధించింది. తల్లిదండ్రుల ఆస్తులను రిజిస్టేషన్ చేసుకొని వారి వాగోగులు చూడకపోతే ఎవరైనా సీనియర్ సిటిజన్స్ కింద కేసు వేసినట్లయితే భూములు రిజిస్ట్రేషన్లు, గిఫ్ట రిజిస్ట్రేషన్లు నిలుపుదల చేసే అధికారం, రద్దు చేసే అధికారం ఆర్డీవోలకు ఉంది.

**సీనియర్ సిటిజన్ యాక్ట్ 2007**

మెయింటెనెన్స్ అండ్ వెల్ఫేర్ పేరేంట్స్ అండ్ సీనియర్ సిటిజన్స్ యాక్ట్, 2007 (యాక్ట్ నం. 56/2007) కింద సిద్ధిపేట అర్డీవో పి.సదానంద వృద్ధురాలి ఫిర్యాదును విచారించారు. ప్రొసీడింగ్స్ నం. ఎ 312/2024, తేదీ. 8.8.2024 ని జారీ చేశారు.

ఇందులో బెంద్రం రాజవ్వకు సర్వే నం.132/ ఈలో 0.045 ఎకరాలు, 146/ ఆలో 3.17 ఎకరాలు ఉంది. ఈ ఆస్తి అమెకు పూర్తి ఆధారం. అయితే ఆమె పెద్ద కొడుకు ఎలాంటి వివరాలు చెప్పకుండా 2023 జనవర్ 21న గిఫ్ట్ డీడ్ చేయించుకున్నాడు. ఫిర్యాదు చేస్తే గిఫ్ట్ డీడ్ 94/2023ని క్యాన్సిల్ చేయాలని ఉన్నతాధికారులకు ఆర్డీవో రాశారు.

## చట్టాన్ని ఉపయోగించుకోవాలి.

**స**మాజంలో తల్లిదండ్రులకు తిండి పెట్టని దుర్మార్గపు వారసులు కూడా ఉన్నారు. వారి ఆస్తి కావాలి. కానీ జీవిత చరమాంకంలో ఇంత తిండి పెట్టేందుకు కూడా ససేమిరా అంటున్నారు. ఈమధ్య చాలామంది వృద్ధులు తమ కొడుకులు తిండి పెట్టకుండా వెళ్లగొడుతున్నారంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్న ఉదంతాలు చాలా చూస్తున్నాం. సీనియర్ సిటిజన్స్ చట్టాలు వారి బాగోగులు చూడడానికున్నాయని అవగాహన లేదు. రాజవ్వకు సహకారం అందడంతో న్యాయం దక్కింది. ఏడాది పోరాటం ద్వారా విజయం సాధించింది. ఎవరైనా ఆస్తిని రాయించుకొని వెళ్ళగొట్టే వారసులకు బుద్ధి చెప్పాలంటే చట్టాలను సద్వినియోగం చేసుకోవాలి.

**– మన్నె నర్సింహారెడ్డి, సామాజిక కార్యకర్త**

■

# రైతుల బ్యాంకు రుణాలు : రిజర్వ్ బ్యాంక్ ఊరట!

రైతులు భారతదేశ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముక, దేశ వ్యవసాయ ఉత్పత్తికి గణనీయంగా తోడ్పడుతున్నారు. అయినప్పటికీ, వారు తరచుగా అనూహ్య వాతావరణం, హెచ్చుతగ్గుల మార్కెట్ ధరలు మరియు ఆర్థిక అస్థిరత వంటి తీవ్రమైన సవాళ్లను ఎదుర్కొంటారు. ఈ భారాలను కొంతమేరకు తగ్గించుకునేందుకు, బ్యాంకుల నుంచి రుణాలు తీసుకున్న రైతులకు రుణాల పునర్నిర్మాణం లక్ష్యంగా భారతీయ రిజర్వ్ బ్యాంక్ (ఆర్బీఐ) కొత్త పథకాన్ని ప్రవేశపెట్టేందుకు సిద్ధమవుతోంది.

ఈ చొరవ దేశవ్యాప్తంగా రైతులకు, ప్రత్యేకించి కరువు మరియు ఇతర వ్యవసాయ సవాళ్ల ప్రతికూల ప్రభావాలతో సతమతమవుతున్న రైతులకు చాలా అవసరమైన ఉపశమనాన్ని కలిగిస్తుందని భావిస్తున్నారు.

**రైతులకు ప్రభుత్వ సహకారం**

ఆహార భద్రత మరియు ఆర్థిక స్థిరత్వాన్ని నిర్ధారించడంలో వారి కీలక పాత్రను గుర్తించిన కేంద్ర ప్రభుత్వం రైతుల సంక్షేమానికి స్థిరంగా ప్రాధాన్యతనిస్తుంది. కొన్నేళ్లుగా రైతులకు ఆర్థిక సహాయం, రాయితీలు, ఇతర ప్రయోజనాల కోసం అనేక పథకాలు అమలు చేస్తున్నారు. ఈ కార్యక్రమాలు రైతులను బలోపేతం చేయడానికి, వ్యవసాయ ఉత్పాదకతను మెరుగుపరచడానికి మరియు వ్యవసాయం యొక్క అనిశ్చితి నుండి వారిని రక్షించడానికి రూపొందించబడ్డాయి.

ప్రస్తుతం, కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు రెండూ కలిసి రైతులకు మరింత గణనీయమైన సహాయాన్ని అందించడానికి కృషి చేస్తున్నాయి. ఈ సహకారం ముఖ్యంగా సంక్షోభ సమయాల్లో, అంటే కరువు లేదా పంటల వైఫల్యం, రైతులు ఎక్కువగా నష్టపోయే సమయాల్లో కీలకం.

ఆర్బీఐచే అభివృద్ధి చేయబడిన కొత్త పథకం రైతుల జీవనోపాధిని కాపాడటానికి మరియు వారి ఆర్థిక స్థిరత్వాన్ని నిర్ధారించడానికి ఈ విస్తృత ప్రయత్నంలో ఒక భాగం.

**రుణ పునర్నిర్మాణం అవసరం**

నేడు రైతులు ఎదుర్కొంటున్న అతి ముఖ్యమైన సమస్య అప్పుల భారం. చాలామంది రైతులు విత్తనాలు, ఎరువులు మరియు పరికరాల కొనుగోలుతో సహా వారి వ్యవసాయ కార్యకలాపాలకు ఆర్థిక సహాయం చేయడానికి రుణాలపై ఆధారపడతారు.

అయితే, కరువు లేదా వరదలు వంటి వాటి నియంత్రణకు మించిన కారణాల వల్ల పంటలు విఫలమైనప్పుడు, ఈ రుణాలు పెనుభారంగా మారతాయి. తమ రుణాలను తిరిగి చెల్లించలేని రైతులు తమ భూమిని, వారి ప్రాథమిక ఆదాయ వనరును మరియు అనేక సందర్భాల్లో, వారి ఏకైక మనుగడను కోల్పోయే ప్రమాదం ఉంది.

దేశంలోని అనేక ప్రాంతాల్లో సరైన వర్షపాతం లేకపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. నీటి కొరతతో పంటలు నష్టపోవడంతో రైతులు తమ రుణాలు చెల్లించేందుకు అవసరమైన ఆదాయాన్ని పొందలేక పోతున్నారు. ఈ పరిస్థితి రైతులలో విస్తృతమైన ఆర్థిక ఇబ్బందులకు దారితీసింది. ప్రభుత్వం మరియు ఆర్థిక సంస్థలు పరిష్కారాలను వెతకడానికి ప్రేరేపించాయి.

సమస్య తీవ్రతను గుర్తించిన ఆర్బీఐ రుణాల పునర్ వ్యవస్థీకరణకు కొత్త విధానాన్ని ప్రవేశపెట్టాలని నిర్ణయించింది. ఈ వ్యవస్థ రైతులకు మరింత సౌకర్యవంతమైన రీపేమెంట్ ఆప్షన్లను అందించడం, వారిపై తక్షణ ఆర్థిక ఒత్తిడిని తగ్గించడం మరియు వారి నష్టాల నుండి కోలుకోవడానికి వారికి అవసరమైన శ్వాసను అందించడం లక్ష్యంగా పెట్టుకుంది.

**ఆర్బీఐ కొత్త పథకం వివరాలు**

ఆర్బీఐ ప్రతిపాదించిన కొత్త పథకం ప్రకారం, పంట

గౌరవం రెండు విధాలుగా వస్తుంది ; అధికారంతో లేదా ప్రవర్తనతో ; మొదటిది తాత్కాలికం, రెండవది శాశ్వతం!

నష్టం లేదా ఇతర ఊహించలేని పరిస్థితుల కారణంగా ఇప్పటికే ఉన్న రుణాలను తిరిగి చెల్లించలేని రైతులకు బ్యాంకులు రుణ పునర్నిర్మాణ ఎంపికలను అందిస్తాయి. రైతులు అప్పుల ఊబిలో కూరుకుపోకుండా మరియు వారు తమ భూమి లేదా ఇతర ఆస్తులను కోల్పోకుండా చూసుకోవడం ఈ పథకం యొక్క ప్రాథమిక లక్ష్యం.

**ఈ పథకం అనేక ముఖ్య లక్షణాలను కలిగి ఉంటుందని భావిస్తున్నారు:**

**1. పొడిగించిన రీపేమెంట్ పీరియడ్స్ :**

రైతులు తమ రుణాల చెల్లింపు వ్యవధిని పొడిగించుకునే అవకాశం ఇవ్వబడుతుంది, ప్రతి నెలా వారు చెల్లించాల్సిన మొత్తాన్ని తగ్గించవచ్చు. ఇది వారి ఆర్థిక నిర్వహణను సులభతరం చేస్తుంది మరియు వారి రుణాలపై డిఫాల్ట్‌ను నివారించవచ్చు.

**2. తక్కువ వడ్డీ రేట్లు :**

కొన్ని సందర్భాల్లో, బ్యాంకులు పునర్నిర్మించిన రుణాలపై తక్కువ వడ్డీ రేట్లను అందించవచ్చు, ఇది రైతులపై ఆర్థిక భారాన్ని మరింత తగ్గిస్తుంది.

పరిమిత ఆదాయం ఉన్న చిన్న మరియు సన్నకారు రైతులకు ఇది ప్రత్యేకంగా ప్రయోజనకరంగా ఉంటుంది.

**3. పెనాల్టీల మాఫీ :**

గడువు ముగిసిన రుణాలపై పెనాల్టీలు మరియు ఆలస్య రుసుములను మాఫీ చేసే నిబంధనలను కూడా ఈ పథకం కలిగి ఉండవచ్చు. ఇది రైతులకు అదనపు ఖర్చులను నివారించడానికి మరియు అసలు మొత్తాన్ని తిరిగి చెల్లించడంపై దృష్టి పెట్టడానికి సహాయపడుతుంది.

**4. రుణ వాయిదాల రీషెడ్యూలింగ్ :**

రైతులు వారి నగదు ప్రవాహం మరియు ఆదాయం ఆధారంగా వారి రుణ వాయిదాలను రీషెడ్యూల్ చేసుకోవడానికి బ్యాంకులు అనుమతించవచ్చు.

ఈ సౌలభ్యం రైతులు కఠినమైన రీపేమెంట్ షెడ్యూల్‌కు కట్టుబడి ఉండకుండా, వారి ఆర్థిక సామర్థ్యానికి అనుగుణంగా చెల్లింపులు చేయడానికి వీలు కల్పిస్తుంది.

**పంట రుణ పునర్నిర్మాణం**

ఆర్బీఐ యొక్క కొత్త పథకంలో పంట రుణాల పునర్నిర్మాణం అత్యంత ముఖ్యమైన అంశాలలో ఒకటి. పంట రుణాలు రైతులకు నిధుల కోసం కీలకమైన మూలం, ఇన్‌పుట్‌లను కొనుగోలు చేయడానికి మరియు వారి పొలాలను నిర్వహించడానికి వీలు కల్పిస్తాయి. అయితే, పంటలు విఫలమైనప్పుడు, ఈ రుణాలు గణనీయమైన భారంగా మారతాయి.

అర్హులైన రైతులకు పంట రుణాల పునర్వ్యవస్థీకరణకు తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆర్బీఐ బ్యాంకులకు ఆదేశాలు జారీ చేసింది. ఇందులో వ్యవసాయం మరియు ఉద్యానవన రుణాలు రెండూ ఉన్నాయి.

పునర్వ్యవస్థీకరణ ప్రక్రియలో రైతు ఆర్థిక పరిస్థితిని పునఃపరిశీలించడం, పంట నష్టం మేరకు మూల్యాంకనం చేయడం మరియు రైతు రుణభారాన్ని తగ్గించడానికి ఉత్తమమైన చర్యను నిర్ణయించడం వంటివి ఉంటాయి.

కరువు ప్రభావిత ప్రాంతాలను గుర్తించి, రుణ పునర్వ్యవస్థీకరణకు అర్హులుగా ప్రకటించడం ద్వారా రాష్ట్ర ప్రభుత్వాలు ఈ ప్రక్రియలో కీలక పాత్ర పోషిస్తాయి. ఒక ప్రాంతాన్ని కరువు ప్రభావిత ప్రాంతంగా ప్రకటించిన తర్వాత, ఆ ప్రాంతంలోని రైతులు తమ బ్యాంకుల ద్వారా రుణ పునర్నిర్మాణం కోసం దరఖాస్తు చేసుకోవచ్చు.

**కొత్త పథకం ప్రయోజనాలు**

ఆర్‌బిఐ ఈ కొత్త పథకాన్ని ప్రవేశపెట్టడం వల్ల రైతు సంఘంపై అనేక సానుకూల ప్రభావం ఉంటుందని భావిస్తున్నారు:

- ఆర్థిక ఉపశమనం : రైతులకు అందించే ఆర్థిక ఉపశమనం అత్యంత తక్షణ ప్రయోజనం.
- వారి రుణాలను పునర్నిర్మించడం ద్వారా, రైతులు మరింత నిర్వహించదగిన తిరిగి చెల్లించే నిబంధనలను కలిగి ఉంటారు. డిఫాల్ట్ మరియు ఆర్థిక ఇబ్బందుల

ప్రమాదాన్ని తగ్గిస్తుంది.

- **భూమి నష్టాన్ని నివారించడం:** డిఫాల్ట్‌లను నివారించడం ద్వారా, రైతులు తమ భూమిని, ఇతర ఆస్తులను పోగొట్టుకోకుండా ఈ పథకం సహాయం చేస్తుంది. వీటిని తరచుగా రుణాల కోసం తాకట్టు పెడతారు.
- **పెరిగిన వ్యవసాయ ఉత్పాదకత :** తగ్గిన ఆర్థిక ఒత్తిడితో, రైతులు తమ వ్యవసాయ పద్ధతులను మెరుగుపరచు కోవడంపై దృష్టి సారిస్తారు. ఇది ఉత్పాదకతను పెంచడానికి మరియు భవిష్యత్తులో మంచి పంట దిగుబడికి దారి తీస్తుంది.
- **ఆర్థిక స్థిరత్వం :** ఈ పథకం వ్యవసాయ రంగం యొక్క మొత్తం ఆర్థిక స్థిరత్వానికి దోహదపడుతుంది, రైతులు దేశ ఆహార భద్రత మరియు ఆర్థిక వృద్ధికి దోహద పడటం కొనసాగించగలరని నిర్ధారిస్తుంది.

**తీర్మానం**

ఆర్బీఐ యొక్క ప్రతిపాదిత రుణ పునర్నిర్మాణ పథకం రుణాలతో పోరాడుతున్న రైతులకు గణనీయమైన ఉపశమనం కలిగించే సమయానుకూలమైన మరియు చాలా అవసరమైన జోక్యం. మరింత సౌకర్యవంతమైన రీపేమెంట్ ఆప్షన్‌లు, తక్కువ వడ్డీ రేట్లు మరియు ఇతర ప్రయోజనాలను అందించడం ద్వారా, ఈ పథకం రైతులు తమ ఆర్థిక వ్యవహారాలను మరింత సమర్థవంతంగా నిర్వహించడంలో మరియు అప్పుల ఊబిలో పడకుండా ఉండేందుకు సహాయం చేస్తుంది.

బ్యాంకుల నుండి రుణాలు తీసుకున్న రైతులకు, ఈ పథకం ఆర్థిక స్థిరత్వం మరియు ఉజ్వల భవిష్యత్తు కోసం కొత్త ఆశను సూచిస్తుంది. ప్రభుత్వం రైతుల సంక్షేమానికి ప్రాధాన్యతనివ్వడం కొనసాగిస్తున్నందున, రైతు సంఘం బలంగా, దృఢంగా మరియు భారతదేశ వ్యవసాయ వృద్ధిని నడిపించే సామర్థ్యాన్ని కలిగి ఉండేలా చేయడంలో ఇలాంటి కార్యక్రమాలు కీలక పాత్ర పోషిస్తాయి.

*– తెలుగు బిందు సౌజన్యంతో*

■

## దళవాయి శివమ్మకు 'శిల్పగురు' పురస్కారం!

శ్రీ సత్యసాయి జిల్లా ధర్మవరం మండలం నిమ్మలకుంట గ్రామానికి చెందిన తోలుబొమ్మల కళాకారిణి దళవాయి శివమ్మకు కేంద్ర ప్రభుత్వం శిల్పగుడు అవార్డును ప్రకటించింది. కేంద్ర చేనేత, జౌళి, హస్తకళల మంత్రిత్వశాఖ కమిషనర్ ఈ నెల 2న విడుదల చేసిన అవార్డుల జాబితాలో శివమ్మకు చోటు దక్కింది.

దక్షిణ భారతదేశంలో హస్తకళల విభాగంలో దళవాయి శివమ్మ మాత్రమే అవార్డుకు ఎంపిక కావడం విశేషం. తోలుపై శివమ్మ వేసిన శ్రీకృష్ణ చరిత పెయింటింగ్, విశ్వరూప హనుమాన్ తోలుబొమ్మకు మెచ్చి, కేంద్ర ప్రభుత్వం ఈ అవార్డును ప్రకటించింది. ఆమె కుమారులు కూడా తోలు బొమ్మల కళాకారులే.



ఈ అవార్డును త్వరలోనే రాష్ట్రపతి, లేదా ఉప రాష్ట్రపతి అందజేస్తారని శివమ్మ కుటుంబ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా శివమ్మను గ్రామస్థులు అభినందించారు.

**ఆనందంగా ఉంది: శివమ్మ**

" కేంద్ర ప్రభుత్వం మా తోలుబొమ్మల కళను గుర్తించి అవార్డుకు ఎంపిక చేయడం చాలా ఆనందంగా ఉంది. తోలు బొమ్మల తయారీ, పెయింటింగ్ ఎంతో కష్టం. ఓపికతో కూడుకున్న పని. అయినా మెచ్చిన కళను, తరతరాలుగా వస్తున్న కళను బతికించుకునేందుకు ప్రయత్నిస్తున్నాం. అవార్డుకు ఎంపిక చేసిన కేంద్ర ప్రభుత్వానికి, చేనేత, జౌళి, హస్తకళల మంత్రిత్వశాఖకు ప్రత్యేక ధన్యవాదాలు. కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు మాకు చేయూతనిస్తే ఇంకా అద్భుతమైన తోలు బొమ్మలను తయారుచేస్తాం. మా జీవనం కూడా మెరుగుపడుతుంది.

■

# బాలికలకు ఆర్థిక స్తోమతకోసం'ఎన్‌పీఎస్ వాత్సల్య' !

**బ**డ్జెట్‌లో ప్రకటించిన ఎన్‌పీఎస్ వాత్సల్య పథకాన్ని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తాజాగా ప్రారంభించారు. తమ పిల్లల భవిష్యత్ కోసం దీర్ఘకాలం పెట్టుబడి పెట్టాలనుకునే వారి కోసం దీన్ని తీసుకొచ్చినట్లు వెల్లడించారు. మదుపు అలవాట్లను ప్రోత్సహించడంలో ఈ పథకం సాయపడుతుందన్నారు. ఇంతకీ అసలేంటీ పథకం? ఎవరు అర్హులు? ఎంత పెట్టుబడితో ఎంత సమకూరుతుంది?

18 ఏళ్లలోపు బాలబాలికల (ఎన్‌పీఎస్) పేరుతో తల్లిదండ్రులు/సంరక్షకులు ఈ ఖాతా తీసుకోవచ్చు. పిల్లలు మేజర్లు అయ్యాక ఈ ఖాతా సాధారణ ఎన్‌పీఎస్ టైర్– 1 ఖాతాగా మారుతుంది. ఎన్‌పీఎస్ ఖాతా తెరవాలంటే కనిష్ఠంగా రూ. 1,000తో మదుపు ప్రారంభించొచ్చు. గరిష్ఠంగా ఎంతవరకైనా మదుపు చేసుకోవచ్చు. దేశ పౌరులను దీర్ఘకాలిక ఆర్థిక ప్రణాళిక, భద్రతను ప్రోత్సహించడంలో భాగంగా కేంద్రం ఈ పథకాన్ని తీసుకొచ్చింది.

**రాబడి ఎంత?**

ఎన్‌పీఎస్ పెట్టుబడులతో మంచి రాబడి వస్తుందని పథకం ప్రారంభం సందర్భంగా నిర్మలా సీతారామన్ వెల్లడించారు. పదేళ్లలో 1.86 కోట్ల మంది ఎన్‌పీఎస్‌లో చేరారని పేర్కొన్నారు. ఈ పథకం నిర్వహణలోని ఆస్తుల విలువ రూ. 13 లక్షల కోట్లకు చేరిందన్నారు. ఎన్‌పీఎస్‌లో భాగంగా ఈక్విటీ పథకాల్లో మదుపు చేసిన వారికి 14%, కార్పొరేట్ డెట్‌లో 9.1%, ప్రభుత్వ సెక్యూరిటీల్లో 8.8% రాబడి అందిందన్నారు.

**ఖాతా తెరవాలంటే..**

ఎన్‌పీఎస్ వాత్సల్య ఖాతాను బ్యాంక్ లేదా పోస్టాఫీసులో ప్రారంభించొచ్చు. ఈ–ఎన్‌పీఎస్ వెబ్‌సైట్ సాయంతో ఆన్‌లైన్‌లోనూ ఖాతా తెరిచే సదుపాయం ఉంది. ఈ–ఎన్‌పీఎస్ వెబ్‌సైట్‌లో ఎన్‌పీఎస్‌పై క్లిక్ చేయగానే "ఎన్‌పీఎస్ వాత్సల్య" అని కనిపిస్తుంది. దానిపై క్లిక్ చేసి పుట్టిన తేదీ, పాన్‌నంబర్, మొబైల్, ఇ- మెయిల్ ఐడీ వివరాలను సమర్పించి 'బిగిన్ రిజిస్ట్రేషన్' పై క్లిక్ చేయాలి. వెంటనే ఓటీపీని ఎంటర్ చేసి వెరిఫికేషన్ ప్రక్రియ పూర్తి చేసి ఖాతా తెరవచ్చు.

**ఎన్‌పీఎస్‌తో ప్రయోజనాలు ఇవీ..**

- ఈ పథకం కింద బ్యాంకు లేదా పోస్టాఫీసులో 18 ఏళ్ల లోపు పిల్లల పేరుమీద ఎన్‌పీఎస్ ఖాతా తీసుకోవచ్చు.
- ఏడాదికి కనీస పెట్టుబడి రూ. 1,000. పిల్లలు మేజర్లు కాగానే ఇది సాధారణ ఖాతాగా మారుతుంది. 60 ఏళ్లు వచ్చాక పింఛను అందుతుంది.
- పిల్లల పేరు మీద వారి తల్లిదండ్రులు, సంరక్షకులు ఈ ఖాతాను తెరవొచ్చు.
- విద్య, అనారోగ్యం వంటి అవసరాల కోసం ముందస్తు ఉపసంహరణ సదుపాయం ఇస్తున్నారు.
- మూడేళ్ల కనీస లాక్–ఇన్ పీరియడ్ తర్వాత 25 శాతం వరకు మొత్తాన్ని ఉపసంహరించుకునేందుకు గరిష్ఠంగా మూడుసార్లు అనుమతిస్తారు.
- ఈ పథకం వల్ల ముందుగానే పెట్టుబడులు ప్రారంభించడానికి వీలు పడుతుంది. దీనివల్ల చక్రవడ్డీ ప్రయోజనం పొందొచ్చు.
- మైనర్లుగా ఉన్నప్పుడే ఎన్‌పీఎస్ ఖాతా తెరవడం వల్ల రిటైర్మెంట్ నాటికి పెద్ద మొత్తంలో కార్పస్ సమకూరుతుంది.
- చిన్నతనం నుంచే పిల్లలకు నుంచే పొదుపు అలవాటు చేయొచ్చు. దీర్ఘకాలిక పెట్టుబడుల ప్రయోజనాలను తెలియజేయొచ్చు.
- మార్కెట్ రిస్క్‌ను ఆధారంగా ఎల్‌సి–75, ఎల్‌సి–50, ఎల్‌సి–25.. ఇలా ఎంపికలు ఉంటాయి. ఇందులో మీకు నచ్చిన దాన్ని ఎంచుకొనే సదుపాయం ఉంటుంది.

**18 ఏళ్ల తర్వాత..?**

ఎన్‌పీఎస్ వాత్సల్య పథకంలో చేరిన వారు 18 ఏళ్లు వచ్చాక పథకం నుంచి వైదొలగొచ్చు. అప్పటికి సమకూరిన మొత్తం రూ. 2.5 లక్షల కంటే తక్కువ ఉంటే మొత్తం ఉపసంహరించుకోవచ్చు. అదే మొత్తం రూ. 2.5 లక్షలు కంటే ఎక్కువ ఉంటే.. 80% యాన్యుటీ స్కీమ్‌లో పెట్టాల్సి ఉంటుంది. 20% విత్‌డ్రా చేసుకొనే సదుపాయం ఉంది. కావాలనుకుంటే 18 ఏళ్ల తర్వాత కూడా ఖాతాను కొనసాగించొచ్చు. 18 ఏళ్ల పూర్తయిన 3 నెలల్లోపే కేవైసీని పూర్తి చేయాల్సి ఉంటుంది. అప్పుడు సాధారణ టైప్-1 ఖాతాగా కొనసాగుతుంది. అప్పుడు సాధారణ ఎన్‌పీఎస్ ఖాతాకు వర్తించే నియమాలే వర్తిస్తాయి.

**సుకన్య సమృద్ధి ఖాతాలు రెండును మించకూడదు**

**చిన్న** మొత్తాల పొదుపు పథకాల క్రమబద్ధీకరణ (రెగ్యులరైజేషన్)పై కేంద్ర ప్రభుత్వం కీలక ఆదేశాలు జారీ చేసింది. సరైన మార్గదర్శకాలు పాటించకుండా ప్రారంభించిన చిన్న మొత్తాల పొదుపు పథకాల ఖాతాలను క్రమబద్ధీకరించాలని నిర్ణయించింది. ఈ మేరకు కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని ఆర్థిక వ్యవహారాల విభాగం ఖాతాదారులకు కీలక సూచనలు చేసింది. దీనికి సంబంధించి నూతన మార్గదర్శకాలను విడుదల చేసింది. ఒకే కుంటుంబంలో రెండు కంటే ఎక్కువ సుకన్య సమృద్ధి ఖాతాలు ఉంటే వాటిని వెంటనే క్రమబద్ధీకరించుకోవాలని తెలిపింది. లేదంటే ఖాతాలు నిలిచిపోయే ప్రమాదం ఉందని హెచ్చరించింది.

**అలాంటి ఖాతాలు మూసివేయండి..**

ఒకే కుటుంబానికి చెందిన వారు రెండు కంటే ఎక్కువ సుకన్య సమృద్ధి యోజన ఖాతాలు తెరిచినట్లయితే.. ఉపయోగించని ఖాతాలను వెంటనే మూసివేయాల్సి ఉంటుందని ఆర్థిక వ్యవహారాల విభాగం తెలిపింది. ఒకవేళ అలా చేయకపోతే సుకన్య యోజన స్కీమ్-2019 మార్గదర్శకాలకు వ్యతిరేకంగా ఉన్న ఖాతాలను గుర్తించి.. సరైన మార్గదర్శకాలు పాటించని వాటిని మూసివేస్తామని సర్క్యులర్ జారీ చేసింది. చట్టపరంగా ఆడపిల్లల సంరక్షకులు కానీ వారు గ్రాండ్ పేరెంట్స్ ఆధ్వర్యంలో సుకన్య సమృద్ధి ఖాతా ఇప్పటికే తెరిచి ఉంటే.. అలాంటి ఖాతాలను వెంటనే చట్టప్రకారం సహజ సంరక్షకులకు బదిలీ చేయాలి. అంటే జీవించి ఉన్న తల్లిదండ్రులు లేదా చట్టపరమైన సంరక్షకులకు వాటిని ట్రాన్స్‌ఫర్ చేయాలని ఆగస్టు 21, 2024న తెలిపింది.

**పాన్ కార్డు, ఆధార్ కార్డు అప్డేట్ చేయండి...**

సుకన్య సమృద్ధి యోజన పథకం తెరిచిన సమయంలో పాన్ కార్డు, ఆధార్ కార్డు ఇవ్వకపోతే తాజాగా మార్గదర్శకాల ప్రకారం వెంటనే వాటిని సమర్పించాలి. రెండూ అంతకు మించి ఉన్న ఖాతాలను రెగ్యులరైజ్ చేయడానికి ముందే వీటిని అప్డేట్ చేయాల్సి ఉంటుంది. పాన్, ఆధార్ కార్డులు లేని ఖాతాలను గుర్తించాలని ఇప్పటికే కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ పోస్టాఫీసులకు ఆదేశాలు జారీ చేసింది. మరోవైపు చిన్న మొత్తాల పొదుపు ఖాతాలను క్రమబద్ధీకరించే అధికారం కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖకు ఉందని పోస్టల్ శాఖ సర్క్యులర్ జారీ చేసింది. సక్రమంగా లేని ఖాతాల క్రమబద్ధీకరించేందుకు ముందుగా కాన్కరెన్స్ బడ్జెట్ డివిజన్ డీఈఏ ఆమోదం పొందాల్సి ఉంటుందని తెలిపింది. ఆ తర్వాతనే వివిధ జాతీయ చిన్న మొత్తాల పొదుపు పథకాల కింద తెరిచిన సరిగా లేని ఖాతాల క్రమబద్ధీకరణకు అవకాశం ఉంటుందని వెల్లడించింది.

## సీబీఎస్ఈ మెరిట్ స్కాలర్‌షిప్ !

**మీ**రు పదో తరగతి పూర్తి చేసిన అమ్మాయిలా? తల్లిదండ్రులకు మీరొక్కరే సంతానమా? అయితే, సీబీఎస్ఈ ప్రకటించిన ఈ మెరిట్ స్కాలర్‌షిప్ మీ కోసమే. తల్లిదండ్రులకు ఏకైక సంతానంగా ఉండి ప్రతిభావంతులైన ఆడపిల్లల్ని ప్రోత్సహించేందుకు సీబీఎస్ఈ స్కాలర్‌షిప్‌ను అందజేస్తోంది. ఇందులో భాగంగా 2024 సంవత్సరానికి సంబంధించి అర్హులైనవారి నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తోంది. సీబీఎస్ఈ పదో తరగతి పరీక్షల్లో ఉత్తీర్ణులైన విద్యార్థినులు అక్టోబర్ 31వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకోవచ్చు.

- తల్లిదండ్రులకు ఏకైక సంతానంగా ఉన్న ఆడపిల్లలను విద్యలో ప్రోత్సహించడమే లక్ష్యంగా ఈ మెరిట్

ద్వేషించడం కాక ప్రేమించడం, అనుకరించడం కాక అనుసరించడం, పొగడడం కాక అభినందించడం నేర్చినవాడు వివేకి

# దేశంలో ఇప్పటిదాకా 17 మంది మహిళా ముఖ్యమంత్రులు

ఢిల్లీ సీఎంగా ఆతిశీ బాధ్యతలు చేపట్టిన తరుణంలో.. దేశంలో మహిళా సీఎంలుగా పని చేసిన పలువురు నేతల ప్రస్తావన మరోసారి తెరపైకి వచ్చింది. భారత రాజకీయాల్లో పురుషాధిక్యం బలంగా ఉన్నా.. అనేక మంది మహిళా మణులు రాజకీయవేత్తలుగా తమదైన ముద్ర వేశారు.

స్వాతంత్ర్య సమరయోధురాలు సుచేతా కృపాలాని దేశంలో తొలి మహిళా సీఎంగా నిలిచారు. ఈమె.. 1963 నుంచి 1967 వరకు యునైటెడ్ ప్రావిన్స్ ప్రభుత్వాన్ని నడిపించారు. తమిళనాడు సీఎంగా పనిచేసిన జయలలిత.. అమ్మగా.. అక్కడి ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేశారు. బెంగాల్ సీఎం మమతా బెనర్జీ.. దీదీగా ఆ రాష్ట్ర ప్రజల ఆప్యాయతను చూరగొన్నారు.

ప్రస్తుతం దేశంలో మమత ఒక్కరే మహిళా సీఎం. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి ఇప్పటిదాకా దేశంలో 16 మంది మహిళలు సీఎంలు అయ్యారు. ఆతిశీ దేశంలో 17వ మహిళా సీఎం, ఢిల్లీకి మూడో మహిళా సీఎం.

## మహిళా సీఎంలు

| పేరు | రాష్ట్రం | పార్టీ | ఏడాది |
|---|---|---|---|
| సుచేతా కృపాలాని | యునైటెడ్ ప్రావిన్సెస్ (నేటి యూపీ) | కాంగ్రెస్ | 1963 |
| నందినీ సత్పతి | ఒడిశా | కాంగ్రెస్ | 1972 |
| శశికళ కకోద్కర్ | గోవా | ఎంజీపీ | 1973 |
| సైదా అన్వరా తైమూర్ | అసోం | కాంగ్రెస్ | 1980 |
| జానకీరామచంద్రన్ | తమిళనాడు | ఏఐడీఎంకే | 1988 |
| జయలలిత | తమిళనాడు | ఏఐడిఎంకే | 1991 |
| మాయావతి | ఉత్తర్ ప్రదేశ్ | బీఎస్పీ | 1995 |
| రాజిందర్ కౌర్ | పంజాబ్ | కాంగ్రెస్ | 1996 |
| రబ్రీ దేవి | బిహార్ | ఆర్జేడీ | 1997 |
| సుష్మా స్వరాజ్ | ఢిల్లీ | బీజేపీ | 1998 |
| షీలా దీక్షిత్ | ఢిల్లీ | కాంగ్రెస్ | 1998 |
| ఉమా భారతి | మధ్యప్రదేశ్ | బీజేపీ | 2003 |
| వసుంధరా రాజె | రాజస్థాన్ | బీజేపీ | 2003 |
| మమతా బెనర్జీ | బెంగాల్ | టీఎంసీ | 2011 |
| ఆనందీ బెన్ పటేల్ | గుజరాత్ | బీజేపీ | 2014 |
| మెహబూబా ముఫ్తా | జమ్మూ కశ్మీర్ | పీడీపీ | 2016 |

స్కాలర్‌షిప్‌ను అమలు చేస్తున్నారు.

- ఈ స్కాలర్‌షిప్‌నకు ఎంపికైన విద్యార్థినులకు నెలకు రూ. 500ల చొప్పున రెండేళ్ల పాటు అందజేస్తారు.
- దరఖాస్తు చేసుకొనే విద్యార్థినులు సీబీఎస్ఈలో పదో తరగతి ఉత్తీర్ణత సాధించి ఉండాలి. అలాగే, ప్రస్తుతం సీబీఎస్ఈ అనుబంధ పాఠశాల్లో 11, 12వ తరగతులు అభ్యసిస్తుండాలి.
- పదో తరగతి పరీక్షల్లో కనీసం 60శాతం మార్కులు (ఐదు సబ్జెక్టుల్లో) సాధించిన వారు ఈ స్కాలర్‌షిప్ అవార్డుకు అర్హులు. విద్యార్థిని ట్యూషన్ ఫీజు నెలకు రూ.1500 కన్నా మించి ఉండరాదు.
- ఆన్‌లైన్ దరఖాస్తుల ప్రక్రియ అక్టోబర్ 31వరకు వరకు కొనసాగుతుంది. దరఖాస్తులను ఆయా పాఠశాలలు నవంబర్ 7 వరకు వెరిఫికేషన్ చేయనున్నాయి.
- ఈ స్కాలర్‌షిప్‌నకు ఇప్పటికే ఎంపికైన విద్యార్థినులు 11వ తరగతి తర్వాత మళ్లీ రెన్యువల్ చేసుకోవాల్సి ఉంటుంది. 11వ తరగతి నుంచి 12వ తరగతికి రెన్యువల్ చేయించుకోవాలంటే సదరు విద్యార్థినులు కనీసం 50శాతం లేదా అంతకంటే ఎక్కువ మార్కులు సాధించాలి. రెన్యువల్‌కు కూడా అక్టోబర్ 31వరకు దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది.

■

■

# ఆయిల్ పామ్‌లో అగ్రగామి ఆంధ్రప్రదేశ్ !

**సాగు విస్తీర్ణంలోను, ఉత్పత్తిలోను దేశంలోనే నంబర్ వన్ ... నూనెగింజలను ఉత్పత్తి చేసే రాష్ట్రాలపై నీతి ఆయోగ్ నివేదిక**

**ఆ**యిల్ పామ్ సాగు విస్తీర్ణంతో పాటు ఉత్పత్తిలో దేశంలోనే ఆంధ్రప్రదేశ్ నంబర్ వన్ స్థానంలో ఉంది. దేశంలో ఆయిల్ పామ్ సాగు వృద్ధికి ఏపీ దిక్సూచిగా నిలిచిందని నూనె గింజల ఉత్పత్తి రాష్ట్రాలపై నీతి ఆయోగ్ అధ్యయన నివేదిక స్పష్టం చేసింది. ఆంధ్రప్రదేశ్‌తో పాటు గుజరాత్, హరియాణ, రాజస్థాన్, మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్, కర్ణాటక, తమిళనాడు, మహారాష్ట్ర.. ఈ తొమ్మిది రాష్ట్రాలే దేశం మొత్తం నూనె గింజల విస్తీర్ణం, ఉత్పత్తిలో 90 శాతం పైగా దోహదం చేస్తున్నాయని నివేదిక తెలిపింది.

ఈ రాష్ట్రాల్లో నూనె గింజల సాగు, ఉత్పత్తిపై మరింత దృష్టి సారించడం ద్వారా స్వయం సమృద్ధి సాధించాల్సిందిగా నీతి ఆయోగ్ నివేదిక సూచించింది. ఆయిల్ పామ్ ఉత్పత్తిలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ఆధిపత్యం చెలాయిస్తున్నాయని తెలిపింది. దేశంలో మొత్తం ఆయిల్ పామ్ సాగు విస్తీర్ణం 3,70,028 హెక్టార్లులో ఉండగా ఇందులో ఏపీలోనే అత్యధికంగా 1,84,640 హెక్టార్లలో ఉందని వివరించింది.

ముడి పామాయిల్ ఉత్పత్తిలో కూడా దేశంలోనే ఆంధ్రప్రదేశ్ అగ్రస్థానంలో ఉందని నివేదిక తెలిపింది. దేశంలో ముడి పామాయిల్ ఉత్పత్తి 3,60,729 టన్నులు ఉండగా అందులో ఏపీలోనే అత్యధికంగా ముడి పామాయిల్ ఉత్పత్తి 2,95,075 టన్నులు ఉందని, ఆ తరువాత స్థానాల్లో తెలంగాణ, కర్ణాటక, మిజోరంలు ఉన్నాయని చెప్పింది.

**ఉత్పత్తి పెంచేందుకు చర్యలు తీసుకోవాలి**

మిగతా రాష్ట్రాల్లో కూడా ఆయిల్ పామ్ సాగు విస్తీర్ణం, ఉత్పత్తి పెంచేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని నీతి ఆయోగ్ నివేదిక సూచించింది. దేశీయ ఉత్పత్తిని పెంచడం ద్వారా దిగుమతులను తగ్గించేందుకు 'ఎడిబుల్ ఆయిల్ మిషన్' ను కేంద్రం ఏర్పాటు చేసిందని తెలిపింది.

నూనె గింజలు సాగు, ఉత్పత్తి మరింత విస్తరింప చేసేలా వ్యూహాలను, రోడ్ మ్యాప్‌లను అమలు చేయాలని నివేదిక సూచించింది. ఈ రంగంలో ఆత్మనిర్భర భారత్ లక్ష్యంగా ముందుకు సాగాలని పేర్కొంది. ■

## వ్యవసాయ సంఘాల కంప్యూటరీకరణ

గ్రామీణ ప్రాంతాల్లో రైతులకు వ్యవసాయ రుణాలు, ఎరువులు ఇతర ఉపకరణాలు అందించేందుకు ఏర్పాటు చేసిన ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాల కంప్యూటరీకరణకు కేంద్రప్రభుత్వం శ్రీకారం చుట్టింది. సొసైటీల్లో అక్రమాలకు అవకాశం లేకుండా లావాదేవీలు పారదర్శకంగా నిర్వహించేందుకు ఈ ప్రక్రియను చేపట్టింది. జిల్లాలోని సహకార కేంద్ర బ్యాంకు (పీడీసీసీ) పరిధిలోని 172 సొసైటీలు కంప్యూటరీకరణ పనులు ప్రారంభించాయి.

మొత్తం 6.72 కోట్ల రూపాయలతో ఉమ్మడి ప్రకాశం జిల్లాలోని సొసైటీలను కంప్యూటరీకరిస్తు న్నారు. అక్టోబరు 2 గాంధీ జయంతి నాటికి జిల్లాలో ఆ ప్రక్రియ పూర్తి చేయాలని ప్రభుత్వం ఆదేశించడంతో అందుకు అనుగుణంగా చర్యలు చేపట్టారు.

**సొసైటీకి రూ. 3.91 లక్షలు**

కంప్యూటరీకరణ కోసం ఒక్కో సొసైటీకి ప్రభుత్వం రూ. 3.91లక్షలు వెచ్చిస్తోంది. కంప్యూటర్, యూపీఎస్, వెబ్‌కామ్, బయోమెట్రిక్ స్కానర్, పాస్‌బుక్ ప్రింటర్, విద్యుత్ సౌకర్యం కోసం రూ. 1.22 లక్షలు కేటాయించింది.


డేటా నిర్వహణ, సైబర్ సెక్యూరిటీకి రూ. 72వేలు, కంప్యూటరీకరణపై సొసైటీ సిబ్బంది శిక్షణ కోసం రూ. 10వేలు, డేటా ప్రిపరేషన్, డిజిటలైజేషన్, వెరిఫికేషన్‌కు రూ. 1.10 లక్షలు, నిర్వహణ, హ్యాండ్లింగ్ సపోర్టుకు రూ. 76 వేలు వెచ్చించనున్నారు. ■

పోటీదారులు నీ పద్ధతులను, పనితీరును అనుకరించవచ్చు, కాని నీ అంకితభావాన్ని ఎవరూ అనుకరించలేరు

# జీవనోపాధుల బలోపేతం

ప్రత్యామ్నాయ పంటల సాగు పద్ధతులు...
చిన్న, సన్నకారు రైతులకు అదనపు ఆదాయ మార్గాలు

## చేపట్టే పనులు




NABARD

MAHILA SADHIKARATHA
Publication Date: 01-10-2024 ; Posting Date: 05 & 06-10-2024

RNI Regd No: TELTEL / 2003 /16365
Postal Regd No: HD/1064/2024-26

# వార్షిక మహాసభల సంరంభం!



ఏపిమాస్ మహాసభ అనంతరం ...



రైతు విశ్వం ఎఫ్ పి సి మహాసభ



ధరణి ఎఫ్ పి ఓ మహాసభ



ధీశాలి ఎఫ్ పి సి మహాసభ



హార్స్లీ హిల్స్ ఎఫ్ పి సి మహాసభ



హుజూరాబాద్ మహాసభ



పెద్ద తిప్ప సముద్రం ఎఫ్ పి ఓ మహాసభ



దహేగావ్ ఎఫ్ పి సి మహాసభ



పాపన్నపేట మహిళా సమాఖ్య మహాసభ





ఏపిమాస్ శిక్షణలు: డ్రాగన్ పండ్ల రైతులకు (రెండు బృందాలు)



చేపల పెంపకంపై శిక్షణ





ఏపిమాస్ సి ఇ ఓ, ఎండి శ్రీ సి ఎస్ రెడ్డి , బోర్డ్ డైరెక్టర్ శ్రీ డబ్ల్యు ఆర్ రెడ్డి నల్లమడ ఎఫ్ పి ఓల సందర్శన దృశ్యాలు

To ADDRESS



పుట్టగొడుగుల పెంపకంలో శిక్షణ

బట్వాడా కాకపోతే దయచేసి ఈ చిరునామాకు తిప్పిపంపండి

ఎడిటర్, ఏపిమాస్ కార్యాలయం, ప్లాట్ నెం.11-12, హుడా కాలని, తానీషా నగర్, డ్రీమ్ వ్యాలీ దగ్గర, మణికొండ, రంగారెడ్డి జిల్లా, హైదరాబాదు-500089